RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



03 మే 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:286

# గవర్నర్ ని కలిసి

## ధన్యవాదాలు తెలిపిన తెలంగాణా కాంగ్రెస్ బీసీ నాయకులు







## స్వతంత్ర భారతావనిలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ. టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 8 న బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయసభల్లో చేసిన బిల్లుకు

గవర్నర్ ఆమోదం తెలిపి రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి ధన్యవాదాలు తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు , కేశవరావు , మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ,ఎమ్మెల్సీ విజయశాంతి తో మరియు ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , కార్పొరేషన్ చైర్మన్ లు ,ఇతర ముఖ్య నేతలతో కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది

టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

స్వతంత్ర భారతావనిలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.

సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ అనుగునంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించాం

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో తెలంగాణ బీసీ మంత్రులు, నేతలతో కలిసి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి ధన్యవాదాలు తెల్పడం జరిగింది

కులగణన క్రెడిట్ రాహుల్ గాంధీ గారిదే

కేంద్రం జనగణన తో పాటు కులగణన నిర్ణయం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వ విజయం

తెలంగాణ మోడల్ ను కేంద్రంలోని బీజేపీ అనిఅసరిస్తోంది

కుల గణన పై కేంద్రం నిర్ణయం తో రాహుల్ ఆశయం నెరవేరింది

రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం కుల గణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించింది

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసింది

చట్టం కన్నా ముందు ఎంపెరికల్ డేటా ప్రామాణికమైన సమాచారాన్ని సేకరించి సబ్ కమిటీ వేసి కేబినెట్ అప్రూవల్ తీసుకొని శాసనసభ ఆమోదించుకొని చట్టాన్ని ప్రభుత్వానికి అనుమతి కొరకు కేంద్రానికి పంపే సందర్భంలో గవర్నర్ న్యాయ పరమైన అంశాలను పరిశీలించి రాష్ట్రపతికి పంపడం జరిగింది

అందుకు తెలంగాణ కాంగ్రెస బీసీ నాయకులం గవర్నర్ ని కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది

తెలంగాణ లో తీసుకున్న కుల గణన రోల్ మోడల్ దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం 2025 జన గణన లో కుల గణన చేస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నాం

దీనిపై విమర్శిస్తున్నారు ఆత్మవిమర్శ చేసుకోవాలి

గతంలో వ్యతిరేకించిన వారు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ ఆలోచనను కేంద్రం మార్గదర్శకత్వం గా తీసుకుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారు..

దేశ వ్యాప్తంగా బలహీన వర్గాల సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

గవర్నర్ కి ధన్యవాదాలు తెలుపుతున్న..

దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టాన్ని అమలు చేయడానికి ఆమోదించాలి.. కేంద్ర ప్రభుత్వం బీసీ ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలి..

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సరైన సమయంలో సరైన నాయకుడు ఆయన నాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ పూర్తి మద్దతు : సీఎం చంద్రబాబు



అమరావతి,మే2సంవత్సరాల నిర్లక్ష్యం తర్వాత "అమరావతి మళ్ళీ ఊపిరి పీల్చుకుంది" అని ప్రకటించిన అమరావతి రాజధాని పునర్నిర్మాణ సమావేశంలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు శక్తివంతమైన భావోద్వేగ మరియు రాజకీయ స్వరాన్ని తాకింది. ఒక భారీ సభలో ప్రసంగించిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సరైన సమయంలో సరైన నాయకుడని ప్రశంసించారు మరియు ఆయన నాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ పూర్తి మద్దతును ప్రతిజ్ఞ చేశారు.అమరావతి ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది, తెల్లవారుజాము నుండే అన్ని జిల్లాల ప్రజలు మరియు రాజధాని ప్రాంత రైతులు తరలివచ్చారు. జాతీయ జెండాలు రెపరెపలాడాయి, "వందేమాతరం" మరియు "భారత్ మాతా కీ జై" నినాదాలు వేదిక అంతటా ప్రతిధ్వనించాయి, మోడీ చేతులు పైకెత్తి నినాదాలతో కలిసి ప్రతిస్పందించారు.

'వైఎస్ఆర్‌సిపి అమరావతిని తుఫానులా నాశనం చేసింది'అని అన్నారుగత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో గత ఐదు సంవత్సరాలు అమరావతికి విధ్వంసం సృష్టించిన కాలం అని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "గత ఐదు సంవత్సరాలలో విధ్వంసం జరిగింది. రైతులు, మహిళలు మరియు వ్యవసాయ కార్మికులను లాఠీలతో కొట్టారు, జైలులో పెట్టారు మరియు వేధించారు. అయినప్పటికీ, వారు ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. నా జీవితంలో అలాంటి ఉద్యమాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. ఈ రోజు వారి అవిశ్రాంత పోరాట ఫలితం," అని ఆయన అన్నారు.

ఉగ్రవాదం మరియు మోడీ వేదనపై వ్యక్తిగత గమనికప్రధానమంత్రికి సంఘీభావం తెలుపుతూ ముఖ్యమంత్రి ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని కూడా లేవనెత్తారు. "నేను మోడీని అమరావతి వేడుకకు ఆహ్వానించడానికి ఢిల్లీలో కలిసినప్పుడు, ఆయన కళ్ళలో తీవ్ర బాధ కనిపించింది. మా సాధారణ ఉల్లాసమైన సమావేశాలు తీవ్రంగా మారాయి. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆయన బాధపడ్డారు" అని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

ఆయన హిందీలో శక్తివంతమైన నినాదాలు చేశారు: "మోడీ జీ హమ్ ఆప్ కే సాథ్ హై! ఆంధ్రప్రదేశ్ కే పాంచ్ కోటి లోగ్ ఆప్ కే సాథ్ హై! సారా దేశ్ ఆప్ కే సాథ్ హై!" జనసమూహం ఉరుములతో కూడిన చప్పట్లతో స్పందించింది. ఆత్మగౌరవ రాజధాని

అమరావతిని ఆత్మగౌరవం మరియు ఆకాంక్షకు చిహ్నంగా ప్రస్తావిస్తూన్నారు"విభజన తర్వాత, మనం రాజధాని లేని రాష్ట్రంగా మారాము. రైతులు స్వచ్ఛందంగా భూమిని దానం చేయడానికి ముందుకు వచ్చారు. వారి ధైర్యం మరియు కేంద్రం మద్దతుతో, మేము అమరావతిని కేవలం ఒక నగరంగా కాకుండా, ఐదు కోట్ల మంది ప్రజల గర్వకారణంగా పునర్నిర్మిస్తున్నాము."

"మేము 10 నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేస్తాము. బిట్స్ పిలానీ, %శూ=×%, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అమరావతి గ్లోబల్ సిటీగా మారుతుంది. క్వాంటం వ్యాలీ మరియు %AI%-ఆధారిత అభివృద్ధి మార్గంలో ఉన్నాయి."

భవిష్యత్తు కోసం పెద్ద ప్రకటనలు మరియు విజన్, అనేక కీలక అభివృద్ధి ప్రకటనలు చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.



వార్తా 2 లో

## అమరావతి అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుంది: ప్రధాని మోదీ



అమరావతి, మే 2 అమరావతి అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుంది అని ప్రధాని మోదీ అన్నారు అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని చెప్పారు. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నానని తెలిపారు. ఒక స్వప్నం సాకారమవుతుందనే విషయం కళ్లముందు కనిపిస్తుందన్నారు. దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశానని ఆయన వివరించారు.

ఇవి కేవలం కాంక్రీట్ నిర్మాణాలు కాదని ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రలోకం రాజధాని పేరు అమరావతి అని ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతేనని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభసంకేతమని పేర్కొన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని ఒక శక్తి అని మోదీ వ్యాఖ్యానించారు.

"ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. ఆంధ్రప్రదేశ్ యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఎదుగుతుంది. ఇది ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ గమ్యస్థానంగా మారుతుంది.

మిగతా 2లో

ప్రజాబలం

03 మే 2025 శనివారం

# కొత్త పుంతలుతొక్కుతున్న అబద్ధాలు

నీ స్నేహితులను చూస్తే నువ్వెలాంటి వాడివో తెలుస్తుందన్నది ఒక లోకోక్తి. అనేక దేశాల నేతలు డోనాల్డ్ ట్రంప్ తమ జిగినీ దోస్తు అని చెప్పుకోవటం, చెట్టపట్టాల్ వేసుకొని తిరగటం తెలిసిందే. ట్రంప్ దాదాపు ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మీడియాతో మాట్లాడితే, నోరు విప్పేది లేదని మోడీ భీషణ ప్రతిజ్ఞ చేసినట్టు వ్యవహరిస్తారు! ట్రంప్ పచ్చి అబద్ధాల కోరు అని చైనా తాజాగా చెబుతోంది, ఒక్క చైనాయే కాదు, అమెరికా మీడియా సైతం గతంలోనూ ఇప్పుడూ అదే చెబుతోంది. రోజూ ఎన్ని అసత్యాలు, తప్పుడు సమాచారం చెబుతున్నదీ లెక్కలు తీయటం ఒక పనిగా మారింది. తాజా అబద్ధం ఏమిటంటే చైనా అధ్యక్షుడు తనతో మాట్లాడినట్లు ట్రంప్ చెప్పాడు. ఎప్పుడు అంటే అవన్నీ మీకెందుకు మూడు నాలుగు వారాల్లో పన్నుల మీద అమెరికా ఒప్పందం చేసుకుంటుంది అన్నాడు. పన్నుల నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు చైనా సంకేతం పంపింది, పూర్తి విజయం నాదే అని కూడా చెప్పుకున్నాడు. పన్నుల గురించి అమెరికాతో ఎలాంటి సంప్రదింపులు, చర్చలు జరగటం లేదని చైనా విదేశాంగ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు స్పష్టం చేశాయి. అమెరికా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించాయి. ఇక ట్రంప్ అసత్యాలు, వక్రీకరణల విషయానికి వస్తే రెండోసారి పదవీ స్వీకారం చేసిన రోజే 20 అబద్ధాలు చెప్పినట్లు మీడియా విశ్లేషించింది. తొలి నాలుగేళ్ల పదవీ కాలంలో 30,573 అబద్ధాలు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక వెల్లడించింది. తొలి వంద రోజుల్లోనే 492 అబద్ధాలు, 2020లో ఓటింగ్‌కు ముందు నవంబరు రెండవ తేదీన ఒక్క రోజే 503 అవాస్తవాలు చెప్పి ఓటర్లను ఆకట్టుకొనేందుకు చూసినట్లు ఆ పత్రిక పేర్కొన్నది. నిజంగా ఒక రాజకీయ నేత అలా మాట్లాడతారా అన్న అనుమానం ఉంటే ట్రంప్, అతగాడి స్నేహితులను చూడాల్సిందే.

ట్రంప్ నోటి నుంచి సగటున రోజుకు 21 తప్పుడు సమాచారం లేదా అబద్ధాలు వెలువడినట్లు తేలింది. తొలి ఏడాదిలో రోజుకు సగటున ఆరు, రెండో ఏడాది 14, మూడో ఏడు 22, నాలుగో సంవత్సరం 39 చొప్పున, అంటే పదవీ కాలం ముగిసే వ్యవధి దగ్గరపడిన కొద్దీ అబద్ధాలు పెరిగాయి. న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం సంస్థ ఏకంగా ట్రంప్ అబద్ధాల సమాచార కేంద్రాన్నే ఏర్పాటు చేసింది. రెండోసారి తొలి రోజే రెండు ప్రసంగాలలో 20 అబద్ధాలతో ప్రారంభం అయిన తీరు చూస్తే నాలుగేళ్లలో గత రికార్డును బద్దలు కొట్టేందుకు ఎంతో కాలం పట్టదనిపిస్తోంది. ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎవరికైనా అభినందనలు తెలపటం ఒక సంప్రదాయం, కానీ అబద్ధాల కోరు ట్రంప్‌ను నా స్నేహితుడు అంటూ మోడీ సందేశాలు పంపారు. వివిధ సందర్భాలలో వర్ణించారు కూడా. రాజకీయాల పుట్టుకతోనే అబద్ధాలు కూడా వెంట వచ్చాయిగానీ ఇటీవలి కాలంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎవరు అవునన్నా కాదన్నా వాటికి డోనాల్డ్ ట్రంప్, అతగాడి బాటలో నడిచే వారు నిష్ణాతులుగా మారారు. అతగాడిని చూసి ఉత్తేజం, ఉత్సాహం పొంది ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు లేదా ప్రధానులు కూడా సిగ్గూ ఎగ్గూ లేకుండా అవాస్తవాలు, అసత్యాలు, వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకుడంటే ఒపీనియన్స్ (అభిప్రాయాలు) మారుస్తూ ఉండాలని గురజాడ చురక అంటించారు. ఆయనే ఇప్పుడు బతికి ఉంటే అబద్ధాలు చెప్పని వాడు రాజకీయ నేత కానే కాదని గిరీశం చేత చెప్పించి ఉండేవారు. జర్నలిస్టులు వార్తలను సేకరించే పనిలో భాగంగా నేతల మాటల్లో అబద్ధాలు ఎన్ని ఉన్నాయో ఎత్తి చూపే పని భారం వారి మీద పడిందంటే అతిశయోక్తి కాదు. ఫ్యాక్ట్ చెక్ పేరుతో కొన్ని సంస్థలు ప్రత్యేకంగా సిబ్బందినే నియమించాయి. ట్రంప్ రెండవసారి జనవరి 20న పదవిని చేపట్టి వందవ రోజు పూర్తి చేసుకొనేందుకు ముందుకు పోతున్నాడు. ఈ లోగానే మీడియాను అణచివేసేందుకు కూడా పూనుకున్నాడు. సరిహద్దులు లేని రిపోర్టర్లు అనే సంస్థ పత్రికా స్వేచ్ఛ మీద రాజ్యాంగేతర దాడి ఎలా జరుగుతున్నదో వివరించింది. ఆరోగ్యం, నేరాల వంటి సమాచారం తెలుసుకొనేందుకు వీలు కల్పించే ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల నుంచి ఎనిమిదివేల పేజీలను ప్రభుత్వం తొలగించింది. జనాలు, మీడియాకు సమాచారం అందకుండా చేయటం తప్ప ఇది మరొకటి కాదు. ప్రభుత్వం నిర్వహించే 180 రేడియో స్టేషన్లను మూసివేసేందుకు గాను వాటికి అందచేస్తున్న 110 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేయాలని పార్లమెంట్‌ను కోరాడు. దీనివలన గ్రామీణ, సుదూర ప్రాంతాల వారికి వాటి సేవలు నిలిచిపోతాయి. ప్రభుత్వ రంగంలోని మీడియాకు ప్రతి ఏటా సగటున ఒక పౌరుడు చెల్లిస్తున్న మొత్తం కేవలం 1.6 డాలర్లు మాత్రమే. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి అధ్యక్ష భవన వార్తలను సేకరించకుండా అసోసియేటెడ్ ప్రెస్(ఏపి) సంస్థ విలేకర్లను నిషేధించారు. మెక్సికో గల్ఫ్ పేరును అమెరికా గల్ఫ్ అని మార్చినప్పటికీ ఆ సంస్థ తన వార్తలో పాత పేరునే వినియోగిస్తుండటమే దీనికి కారణం. ఏప్రిల్ 9న ఒక కోర్టు ఈ నిషేధం ఎత్తివేయాలని ఆదేశించినప్పటికీ ఖాతరు చేయటం లేదు. తన స్వంత సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా 64 సార్లు మీడియా మీద అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడు. 2021 జనవరి ఆరున కాపిటోల్ వద్ద జర్నలిస్టులపై దాడి చేసిన కేసులో శిక్షలు పడిన తన అనుచరులైన 13 మంది గూండాలను క్షమాభిక్ష పేరుతో విడుదల చేశాడు. మీడియా సంస్థలను వేధించేందుకు ఆరు కంపెనీలపై విచారణకు ఆదేశించాడు. ప్రాజెక్టు 2025 పేరుతో ట్రంప్ ఎజెండాకు రూపకల్పన చేసిన బ్రెండన్ కార్, మీడియా నియంత్రణ కమిషన్ చైర్మన్‌ను చేసిన తరువాత ట్రంప్ గురించి విమర్శనాత్మక వార్తలను అందించే సిబిఎస్, ఎబిసి, ఎన్‌బిసి, ఎన్‌పిఆర్, పిబిఎస్, కాలిఫోర్నియా టెలివిజన్‌లపై విచారణ పేరుతో వేధింపులకు పూనుకున్నాడు. నాలుగు సంస్థలపై ట్రంప్ వ్యక్తిగతంగా పరువునష్టం కేసులు వేశాడు. ఇక కమ్యూనిజానికి, తమను వ్యతిరేకించే దేశాల గురించి తప్పుడు ప్రచారం చేసేందుకు అమెరికా ప్రభుత్వం యుఎస్ ఏజన్సీ ఫర్ గ్లోబల్ మీడియా అనే సంస్థను దశాబ్దాల క్రితమే ఏర్పాటు చేసింది. తరువాత మీడియా పెద్ద ఎత్తున విస్తరించి అలాంటి ప్రచారం చేసేందుకు వాటితో పెద్దగా అవసరం లేకపోయింది. అందుకే అది నిర్వహించే రేడియో, టీవీ సేవలను నిలిపివేయాలని ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. విలేకర్లను సెలవుపై వెళ్లాలని కోరారు. ఈ సంస్థ ద్వారా నిర్వహించే వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, యూరోప్ లిబర్టీ వంటి వాటిలో కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేక వార్తలను ప్రచారం చేస్తున్నారు. అవి ఎంతగా రెచ్చగొట్టినా అమెరికా పాలక వర్గానికి వచ్చిన మేలేమీ లేకపోవటంతో ట్రంప్ వాటికి నిధులు నిలిపివేశాడు. ఈ చర్య వలన మూడున్నర వేల మందికి పైగా జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఉపాధి కోల్పోనున్నారు. ఈ సంస్థలలో పని చేస్తూ తప్పుడు వార్తలను ప్రచారం చేసిన జర్నలిస్టులలో విదేశాలకు చెందిన 84 మందిని స్వదేశాలకు పంపాలని నిర్ణయించింది. అయితే వారిలో అనేక మందిని ఆయా దేశాలు కేసులు పెట్టి జైలు పాలు చేసే అవకాశం ఉందట. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసేందుకు వివిధ దేశాలలో ప్రైవేటు టీవీలు, పత్రికలకు, కొందరు జర్నలిస్టులకు సిఐఏ, ఇతర సంస్థల ద్వారా పెద్ద ఎత్తున నిధులు అందచేస్తున్న సంగతి తెలిసిందే

# దశలవారిగా పేదలందరికి ఇండ్లు నిర్మిస్తాం. మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లిఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని ఆనాడు హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా స్థలాలున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తునట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. కాటారం మండలం, ధన్వాడ గ్రామంలో బొడిగె భాగ్య, చేకుర్తి పావని, ఆత్కూరి దుర్గ మరియు తాటి పల్లవి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవేరలేదని అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయలేదని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు. ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్ధిపొందాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం

ఈ సందర్భంగా గ్రామస్థులను ఎమ్మా పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి

బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్, డిఆర్డిఓ నరేష్, డిపిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.

## అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి. విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ప్రజాబలం ప్రతినిధి తేది. 2. 5. 2025. ములుగు జిల్లా.** రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు.

ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క

డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు.

ముందుగా జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చర్లు సన్మానించారు.

అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు.

ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,

# అమరావతి అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

హరితశక్తి, కాలుష్యరహిత పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి. రాజధానిలో మౌలికవసతుల కల్పనకు కేంద్రం సహకారం. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారులను పంపించి అని అన్నారు హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్దపెద్ద పనులు పూర్తిచేయడంలో ఆయనను మించిన నేత దేశంలో లేరు అని అన్నారు

కేంద్ర సహకారం కొనసాగుతుంది అని అన్నారు 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశానని మోదీ గుర్తు చేశారు. గత పదేళ్లలో రాజధానికి కేంద్రం మద్దతుగా నిలిచిందని చెప్పారు. అమరావతి అభివృద్ధికి అన్నిరకాలుగా సహకరించిందన్నారు. ఇప్పుడు కూడా కేంద్ర సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇక్కడ సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ సహా అన్నిరకాల నిర్మాణాలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలగన్నారని చెప్పారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలన్నారు. వికసిత్ భారత్‌కు ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ఆకాక్షించారు. పవన్‌కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి మనమే చేయాలని వెల్లడించారు.

'ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్?లో రైల్వే కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలైంది. రైల్వే ప్రాజెక్టులతో ఇతర రాష్ట్రాలకు అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు, పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు ఏపీ, తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్లలోపే. ఇప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్?కే రూ.9000ల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. గతానికంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం' అని పేర్కొన్నారు.

"పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. ఏపీకి వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. అమృత్ భారత్ కింద ఆంధ్రప్రదేశ్?లో 70కి పైగా రైల్వేస్టేషన్లు అభివృద్ధి. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల ఏపీలో వేలమంది యువతకు ఉపాధి అవకాశాలు. అని అన్నారు రైతుల వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. అన్నదాతలకు పథకాలు, పరిహారం కింద రూ.17,000ల కోట్లు సాయం చేశామన్నారు. పీఎం సమ్మాన్ నిధి ద్వారా కర్షకులకు సాయం చేస్తున్నామని చెప్పారు. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే పేదలు, యువత మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ నాలుగు వర్గాలు దేశానికి నాలుగు స్తంభాలు లాంటివారని పేర్కొన్నారు.

దేశంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం. నదులు అనుసంధానం చేస్తున్నాం. ప్రతి ఎకరానికీ నీరిచ్చేందుకు పోలవరం త్వరగా పూర్తిచేస్తాం. రక్షణరంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్ దుర్గామాతలా మన రక్షణరంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు మన ఐక్యత కూడా. విశాఖలో ఏక్తా మాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరం. దీంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి. దేశవ్యాప్తంగానూ ఏక్తా మాల్స్ నిర్మిస్తున్నాం. అని అన్నారు యోగా డే మొదలై ఈ జూన్ 21తో పదేళ్లు అవుతుంది. ఆ రోజున ఏపీ ప్రజలతో కలిసి యోగా డేలో పాల్గొంటా. మన యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఆంధ్రప్రదేశ్?లో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ప్రపంచ రికార్డు సృష్టించేలా ఏపీలో కార్యక్రమాలు నిర్వహించాలి. జూన్ 21న ప్రపంచమంతా భారత్ వైపు, యోగా వైపు చూసేలా చేద్దాం' అని వివరించారు.

మూడేళ్లలో అమరావతి పూర్తి చేయాలని చంద్రబాబు సంకల్పించారని ప్రధాని అన్నారు. అమరావతి అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుందన్నారు. ఏపీలో కలలు కనేవారు, వాటిని నిజం చేసేవాళ్లూ ఎక్కువమందే ఉన్నారని చెప్పారు. ఏపీ? అభివృద్ధిలో దూసుకుపోతోందని ఇదే వేగం కొనసాగాలని ఆకాక్షించారు. అమరావతి అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్? జీడీపీ కొత్త శిఖరాలకు చేరుతుందని వివరించారు. మీ అందరి ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. భారత్ మాతా కీ జై, వందేమాతరం నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు. ఆయనతో నేతలు, అశేష ప్రజానీకం గొంతు కలిపారు.

# బూదరాజు సేవలు చిరస్మరణీయం

తెలుగు భాషకు తన జీవనాన్ని అంకితంగా సమర్పించుకున్న వారు అరుదు. వారిలో బూదరాజు రాధాకృష్ణ ప్రముఖులు. వాక్ నిపుణత, వ్యాకరణ విలాసం, పదబంధాల పరిపుష్టతతో కూడిన ఆయన రచనలు పరిశుద్ధమైన భాషా సేవకు నిలువెత్తు నిదర్శనాలు. 'తెలుగు భాషా భక్తుడు' అనే పదం ఆయనకు అక్షరార్థంగా అంకితమవుతుంది. బూదరాజు రాధాకృష్ణ తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్టమైన వ్యక్తి. వారు కేవలం ఒక భాషా శాస్త్రవేత్తగానే కాకుండా, సీనియర్ పాత్రికేయులుగా, రచయితగా, అనువాదకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. తెలుగు భాషకు, పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. తెలుగు సాహితీ సముద్రంలో ఎన్నో మాణిక్యాలు వెలుగుతూనే ఉన్నాయి. అటువంటి అమూల్య వెలుగులు ప్రసాదించిన మణి మాణిక్యాలలో ఒకరు బూదరాజు రాధాకృష్ణ. భాషపై అపారమైన ప్రేమ, పరిశోధనా దృక్పథం, పాత్రికేయ శ్రద్ధ, రచనా నైపుణ్యంఈ నాలుగు మణిపూసలతో ఆయన నిర్మించిన జీవన మార్గం తెలుగు భాషాభిమానులకు మార్గదర్శిగా నిలిచింది.బూదరాజు రాధాకృష్ణ 1932 మే 3న ప్రకాశం జిల్లా వేటపాలెం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య చీరాలలో, ఉన్నత విద్య విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాగింది. భాషపై ఆసక్తితో "%ఎణర్‌శీతీఱఝౌశ్రీ +తీుఎఝౌతీ శీట జుతీశ్రీఎ ఎవశ్రీబస్త్రబ ×అంఎతీఱజ్‌ఱశీఅం%" అనే విషయంపై 1965లో డాక్టరేట్ పొందారు. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన భాషా అధ్యయనానికి చెందిన అపూర్వ కీర్తిగా గుర్తించబడింది. చీరాల వి.ఆర్.ఎస్. కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా తన ఉపాధ్యాయ జీవితం ప్రారంభించిన రాధాకృష్ణ , తర్వాత తెలుగు అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భాషా ప్రామాణికతకు తోడ్పడే అనేక పుస్తకాలను ఈ సమయంలో సమీకరించారు. 1988లో పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయన సేవా ధర్మం ముగిసి పోలేదుకావలసిన చోటా, అవసరమైన సమయంలో రచన ద్వారా ఆయన శబ్దజీవితమై మిగిలారు. పదవీ విరమణ అనంతరం "ఈనాడు" జర్నలిజం సంస్థ లో ప్రాచార్యులుగా పదేళ్ల పాటు సేవలందించారు. ఎంతోమంది యువ పాత్రికేయులకు భాషా శాస్త్రం, రచనా వ్యాకరణం బోధించి, వారిని సామాజిక పరిణతితో కూడిన రచయితలుగా తీర్చిదిద్దారు. "పుణ్యభూమి" శీర్షికతో 'సి. ధర్మారావు' కలం పేరుతో వందలాది వ్యాసాలు రాసారు. భాషా విలువ, సంస్కృతి పరంపర, చరిత్ర సంక్రమణ, సమకాలీన సమీక్ష వంటి అనేక అంశాలు ఆయన వ్యాసాల్లో పదునైన పరిశీలనతో కూడుకున్నవి. ఈ వ్యాసాలు ప్రజలలో పాఠనాభిరుచి పెంచేలా, ఆలోచనలను పెంచేలా ఉండేవి. తెలుగు భాషా శాస్త్ర పరిశోధనకు బూదరాజు కృషి విలువైనదిగా గుర్తించ బడింది. "వాస్తు పదకోశం", "వ్యవహార కోశం", "తెలుగు దినపత్రికల భాష" వంటి ప్రామాణిక రచనలు ఆయన మేధస్సుకు నిదర్శనాలు. నన్నయ పూర్వకాలపు శాసన భాషను అధ్యయనం చేసి, మాండలికాల వ్యాప్తిపై చేసిన విశ్లేషణ భాషా పరిశోధకులకు గొప్ప వనరుగా నిలిచింది. వ్యాకరణ నియమాలు, వినియోగ నిబంధనలు, భాషా అభివృద్ధిలో సమాజ పాత్ర వంటి అంశాలపై ఆయన వ్యాఖ్యానాలు అత్యంత విలువైనవిగా భావించ బడుతున్నాయి. రాధాకృష్ణ రచయితగా తెలుగుని ప్రభావవంతమైన భావ ప్రకటనకు ఒక పటిష్టమైన రూపకర్త. పాత్రికేయులకు మార్గదర్శకంగా "రచన రీతులు", "తెలుగుబడి" వంటి పుస్తకాలు రచించారు. మహాకవి శ్రీశ్రీ జీవితాన్ని ఆంగ్లంలో రచించి, స్వయంగా తెలుగులోకి అనువదించారు. "మరవరాని మాటలు" అనే గ్రంథంలో తెలుగు సాహిత్యంలోని అమూల్య సూక్తులను సంకలనం చేశారు. అంతేకాక, నోమ్ చాంస్కీ, కార్ల్ మార్క్స్, గుల్జార్ వంటి రచయితల రచనలను తెలుగులోకి అనువదించి భావానువాదానికి అర్థవంతమైన ప్రమాణాలు నెలకొల్పారు. జ్ఞానం, వినయం, మిత భాషణం, శ్రద్ధ అనే నాలుగు గుణాలతో ఆయన మానవీయత వెలిసింది. నుకల నారాయణ, కాళోజీ నారాయణరావు, న్యాపతి సుబ్బారావు వంటి ప్రముఖులతో ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయన సమాజాభిముఖ దృక్పథానికి ప్రతీకలుగా నిలిచాయి. విశేషమైన విషయ పరిపక్వత, పదాలను నాణ్యంగా ఉపయోగించే నైపుణ్యం ఆయన రచనలకు స్ఫూర్తినిచ్చాయి. బూదరాజు రాధాకృష్ణ జీవితం తెలుగు భాషకు అంకితమై, పరిశోధనతో నిండి, శ్రద్ధతో నడిచిన ఆత్మసాక్షాత్కార యాత్ర. ఆయన రచనలు నేటికీ తెలుగు అధ్యాపకులకు, పాత్రికేయులకు, తర్జుమకారులకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి. తెలుగు భాషే తన ముక్తిపథం అని నమ్మి జీవితాంతం అదే వైపు నడిచిన బూదరాజు రాధాకృష్ణ , సాహిత్యాన్ని మానవీకరించిన సాహితీ వేత్త గానే నిలిచారు. ఆయన రచనలు భాషానురాగులకు ఆదర్శంగా, పాత్రికేయులకు పాఠశాలలా నిలిచాయి. తెలుగు భాషా పట్ల ఆయన కలిగిన భక్తిసజీవంగా శబ్దంలో, వాక్యంలో, వ్యాసంలోఇప్పటికీ స్పందిస్తోంది.

# కానరాని మీడియా స్వేచ్ఛ..

ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీనపత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాకపోవడం విచారకరం. భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ముకోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నాయన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్దంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాటును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్‌కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.

## ఆర్థికాభివృద్ధిలో అసమానతలెన్నో

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత పాలకులు ఇకనైనా ప్రజల వాస్తవ పరిస్థితిని గమనించి, ఈ ఆర్థికాభివృద్ధి వాపా లేక బలుపా అని బేరీజు వేసుకుని ముందుకుసాగడం ఉత్తమం. ఎందుకంటే ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సంస్థలు వివిధ అంశాలపై ప్రకటించిన అనేక ర్యాంకులు పరిశీలిస్తే భారతదేశ వాస్తవ అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాల' సాధనలో మన దేశం 109వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)లో 134వ స్థానం, సంతోష సూచికలో 126వ స్థానంలో, ఆకలి సూచిలో 105వ స్థానంలో, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహార లోపంలో 111వ స్థానంలో, మహిళా రక్షణ లో 128వ స్థానంలో, మల్టీ డైమెన్షనల్ పావర్టీలో 126వ స్థానంలో, లింగ సమానత్వంలో 129వ స్థానంలో, తలసరి ఆదాయంలో 124వ స్థానంలో, అక్షరాస్యత రేటు 80% శాతం లోపు, నిరుద్యోగం దాదాపు 5% శాతంతో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.ఇటువంటి పరిస్థితుల్లో భారత్ ఐదవ ఆర్థిక వ్యవస్థగా మారటం వల్ల భారతదేశానికి ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకుకలిగిన ప్రయోజనం ఏమిటి? ఇది మన అందరినీ వెంటాడుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నలకు నేటి పాలకులు సమాధానం చెప్పాలి. నేటికి భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రపంచంలోనే ప్రాముఖ్యత కలిగిన వంద విశ్వవిద్యాలయాల్లో మన దేశం నుంచి ఒకటి లేకపోవడం గమనార్హం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అవుతున్నా, నేటికీ వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు సుమారు 70 కోట్ల మందికి పంచుతూ, కనీసం ఒక్క పూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు పరిశీలిస్తే, తేటతెల్లం అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ, పేద మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మండుతున్నాయి.

ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తున్నది. ఉద్యోగ ఉపాధి అవకాశాలులేక వలసల భారతంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారినా ఎవరికి లాభం? కేవలం ఈ అభివృద్ధి అంతా కొందరి బడా పారిశ్రామిక వేత్తలు, సంస్థలకు చెందినదిగా గుర్తించాలి. కార్పొరేట్ వ్యక్తుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చెబుతూ పాలకులు ప్రజలను నమ్మించడం ఇకనైనా మానాలి. దేశానికి అన్నం అందించే అన్నదాతలు ఆర్తనాదాలు పాలకులకు వినబడడం లేదు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కనపడటం లేదు. కేవలం నాలుగు రహదారులు, ఆరు విమానాశ్రయాలు, పది పదంతస్థుల ఆకాశహర్మ్యాలు నిర్మించి, యాభై, డెభై అడుగుల విగ్రహాలు, సందర్శించే దేవాలయాలు, ఆకర్షించే కుంభమేళా వంటివి చేయడం ద్వారా దేశంలో పేదరికం తగ్గుతుందా! ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవాలు ఎల్లకాలం దాచలేరు. గతంలో 8%, 9% ఉన్న జిడిపి, నేడు 5 నుంచి 6 మధ్య కదలాడుతున్నదని గ్రహించాలి. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇకనైనా పాలకులు పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. గతంలో కంటే కొన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా, కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఉంది. 'చైనా' వలే స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. నినాదాలు కాదు సరైన నిర్ణయాలు తీసుకోవడం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. కుల, మత, వర్గ, భాష, లింగ వివక్షలు తొలగించడానికి కృషి చేయాలి. అంతేకాని కొందరు బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ వ్యక్తుల బిలియనీర్ల సంపదే దేశ అభివృద్ధి అని నమ్మి, దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారింది అని చెప్పి మురిసిపోవడం చాలా ప్రమాదకరం అని గ్రహించాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు 'దేశ ప్రజలు అందరి అభివృద్ధే దేశాభివృద్ధి' అని నమ్మి ముందుకు సాగడం ఉత్తమం.

## రాజకీయాలకు బుట్టా గుడ్ బై

కర్నూలు, మే 2, వ్యాపార రంగంలో ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. పారిశ్రామిక, వ్యాపార రంగాల నుంచి రాజకీయాల వైపు వచ్చినవారు చాలా అప్రమత్తంగా ఉంటారు. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు. లేకుంటే ఇబ్బందులు తప్పవని వారికి తెలుసు. అయితే ఈ విషయంలో మూల్యం చెల్లించుకున్నారు మాజీ ఎంపీ బుట్టా రేణుక. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రేణుక 2014 ఎన్నికల్లో కర్నూలు ఎంపీగా గెలిచారు. అత్యంత సీనియర్ నేతగా ఉన్న కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ని ఓడించి లోక్ సభలో అడుగుపెట్టారు. అటు తరువాత రాజకీయంగా తీసుకున్న నిర్ణయాలు ఆమె పాలిట శాపంగా మారాయి.2014లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం గౌరవప్రదమైన స్థానాలను తెచ్చుకొని ప్రతిపక్షంగా ఉంది. బుట్టా రేణుక ఎంపీగా గెలిచి పార్లమెంట్లో అడుగుపెట్టారు. విద్యాధికురాలిగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా గుర్తింపు పొందారు రేణుక. అయితే 2018లో ఆమె టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్నారు. అక్కడ నుంచి ఆమె కౌంట్ డౌన్ మొదలైంది. తెలుగుదేశం పార్టీలో చేరినా.. ఆమెకు కోరుకున్న సీటు దక్కలేదు. కనీసం ఎక్కడా సర్దుబాటు కూడా చేయలేదు. దీంతో టీడీపీలోకి వచ్చినట్టే వచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వెళ్ళిపోయారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకొనసాగి ఉంటే 2019లో సైతం ఆమెకే కర్నూలు పార్లమెంట్ టికెట్ ఇచ్చేవారు. టిడిపిలోకి వెళ్లి తిరిగి రావడంతో ఆమెకు టికెట్ నిరాకరించారు జగన్మోహన్ రెడ్డి. 2019 నుంచి 2024 మధ్య ఆమె పార్టీకి తన సమయాన్ని కేటాయించాల్సి వచ్చింది. అయితే అధినేతను ఎలాగోలా ఒప్పించి 2019లో ఎమ్మిగనూరు అసెంబ్లీ టికెట్ ఇప్పించుకున్నారు రేణుక. సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని తప్పించి మరి జగన్ ఆమెకు టికెట్ ఇచ్చారు. బీసీ తారక మంత్రం పనిచేస్తుందని భావించారు. కానీ కూటమి ప్రభంజనంలో బుట్టా రేణుక ఓడిపోయారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి రూపంలో ఆమెకు వ్యతిరేక వర్గం ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ వర్గం వ్యతిరేకించింది. ప్రస్తుతం కూడా వ్యతిరేకిస్తూనే ఉంది. ఇంకోవైపు వ్యాపారంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆమె ఆస్తులు వేలానికి సిద్ధంగా ఉన్నాయి. అటు రాజకీయంగా కలిసి రాక.. ఇటు వ్యాపార పరంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. అయితే రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వ్యాపార రంగం తిందని ఆమె బాధపడుతున్నారు. అందుకే రాజకీయాలనుంచి నిష్క్రమించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి ఆమె నిర్ణయం ఎలా ఉంటుందో.

### దెందులూరు నుంచి వేలాదిగా అమరావతికి తరలివెళ్లిన కూటమి శ్రేణులు, ప్రజలు






దెందులూరు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు దెందులూరు నియోజకవర్గం నుంచి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలి వెళ్లారు. హనుమాన్ జంక్షన్ వద్ద నుంచి బస్సులకు జెండా ఊపి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం గన్నవరం వద్ద గల ఎస్ఎం కన్వెన్షన్ హాల్లో భోజన సౌకర్యాలను కూడా ఏర్పాటుచేసారు.

నియోజకవర్గ పరిధిలోని దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల నుంచి అమరావతి రాజధానికి కూటమి, నాయకులు, కార్యకర్తలు ప్రజలు వేలాదిగా తరలివెళ్లారు.

# బొబ్బిలి యుద్ధంలో నెగ్గిన కూటమి

విజయనగరం, మే 2, విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు కూటమి నేతలు. అందుకోసం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని కూటమి నేతలు, తమ పీఠాన్ని పదిలపరచుకోవాలని వైసీపీ నేతలు ఎవరికి వారే పక్కా స్కెచ్ తో క్యాంప్ పొలిటికల్స్‌కి తెరలేపినా చివరికి కూటమి నేతలే నెగ్గారు. ఈ అంశంతో విజయనగరం జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా రసవత్తరంగా మారాయి.నాలుగేళ్ల క్రితం వైసీపీ దక్కించుకున్న బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పదవిని ఇప్పుడు అధికార కూటమి దక్కించుకునేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీపై ఎలాగైనా తమ జెండా ఎగురవేయాలని కూటమి చేసిన ప్రయత్నం సక్సెస్ ఫుల్ గా నెరవేరింది. అవిశ్వాసానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ ను సొంతం చేసుకునేందుకు ముందుగానే వైసీపీ కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, అవిశ్వాస తీర్మానంలో చైర్మన్ కు వ్యతిరేకంగా 20 మంది ఓటేస్తే వైసీపీ చైర్మన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. అనంతరం 16 మంది చేతులెత్తి కొత్త చైర్మన్ ను ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుంది.బొబ్బిలి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 31 వార్డులుండగా, వాటిలో పది వార్డులను టీడీపీ, 20 వైసీపీ, ఒక వార్డు ఇండిపెండెంట్ కైవసం చేసుకున్నారు. అయితే ఆ తరువాత ఒక వైసీపీ సభ్యుడు రాజీనామా చేయడంతో బొబ్బిలిలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు. మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఇండిపెండెంట్ తోపాటు మరో 9 మంది వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో టీడీపీ బలం 20కి చేరింది. ఎమ్మెల్యే బేబీనాయన ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఓటు హక్కు ఉండటంతో అవిశ్వాసం తీర్మానం నెగ్గటానికి ఎలాంటి ఢోకా లేదు. అవిశ్వాసానికి కావలసిన 20 మంది కౌన్సిలర్లు కూటమికి ఉండటంతో ఓటింగ్ సమయానికి వారిలో ఏ ఒక్కరు చేజారిపోకుండా క్యాంప్ పాలిటిక్స్ కి తెరలేపారు కూటమి నేతలు. వైసీపీ నుండి మద్దతు ఇస్తున్న తొమ్మిది మంది, ఒక ఇండిపెండెంట్ తోపాటు టీడీపీకి చెందిన10 మంది కౌన్సిలర్లను క్యాంప్‌లో ఉంచి నేరుగా ప్రత్యేక బస్సులో బొబ్బిలి మున్సిపల్ సమావేశ మందిరంకి తీసుకువచ్చారు. అయితే ఈ అవిశ్వాస తీర్మానంకు వైసీపీకి చెందిన మిగిలిన పది మంది కౌన్సిలర్లు కూడా హాజరయ్యారు. ఇక మునిసిపల్ సమావేశం ప్రారంభమైన తరువాత అవిశ్వాస తీర్మానం ప్రారంభించారు

ఎన్నికల అధికారులు. అలా పెట్టిన అవిశ్వాసంలో కూటమి సభ్యులు 20 మందితో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎమ్మెల్యే బేబీనాయన కూడా అవిశ్వాస తీర్మానంకి అనుకూలంగా ఓటేయడంతో 21 ఓట్లతో అవిశ్వాసం నెగ్గి ప్రస్తుత చైర్మన్ సావు మురళీ కృష్ణ తన పదవిని కోల్పోయారు. ఆ తరువాత కొత్తగా ఎన్నుకోబోయే నూతన చైర్మన్ ఎవరు అన్న చర్చ కూడా జోరుగా సాగుతుంది. ఇక బొబ్బిలి మున్సిపాలిటీకి టీడీపీ సభ్యుడిని నూతన చైర్మన్ గా ఎన్నిక కావడం లాంఛనమే అయ్యింది.

# వైసీపీ ప్రక్షాళన దిశగా అడుగులు

విజయవాడ, మే 2, వైసీపీని ప్రక్షాళన చేసే పనిలో ఆపార్టీ అధినేత జగన్ తలమునకలయ్యారట. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో జగన్ అడుగులు ముందుకు వేస్తున్నారని ఫ్యాన్ పార్టీలో చర్చ నడుస్తోంది. సరికొత్త వ్యూహాలకు పదును పెడుతూ పార్టీని ముందుకు నడిపించాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇప్పటివరకు ఒక లెక్క..ఇప్పుడు ఒక లెక్క అన్నట్లుగా జగన్ పార్టీలో కీలక సంస్కరణలను చేపట్టబోతున్నారని పార్టీవర్గాల్లో టాక్ విన్పిస్తోంది. ఇకనుంచి పార్టీలో వికేంద్రీకరణ విధానం తీసుకురావాలని చూస్తున్నారట.వైసీపీలో దిగువ స్థాయి నుంచే పార్టీ ఎదగాలని వారే బాధ్యులుగా మారి సమర్ధంగా పనిచేయాలని ఆయన గట్టిగా కోరుకుంటున్నారు. అందుకే మొన్నటి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో చేసిన సూచనలు..నేడు జిల్లా అధ్యక్షులు సమావేశంలో ఇస్తున్న దిశానిర్దేశం రెండింటిని పరిశీలిస్తే..పార్టీని నాయకులకే అప్పగిస్తున్నారన్న టాక్ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ అధ్యక్షతన జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో..పార్టీకి జిల్లా అధ్యక్షులే సర్వస్వం అన్నారట. మీరే పార్టీ..పార్టీనే మీరు అని క్లారిటీగా చెప్పేశారు. మీరే అన్ని రకాల బాధ్యతలు తీసుకోవాలని..ఎవరి కోసమో చూడొద్దని సూచించారు. మీకు ఎవరైనా ఆదేశిస్తారేమో అని ఎదురుచూడకుండా సొంత నిర్ణయాలు తీసుకోండి అని జగన్ ఫుల్ ఫ్రీడం ఇచ్చారట. జిల్లా పార్టీకి మీరే యజమానులు..మీ మాటే చెల్లుబాటు అవుతుంది.మీరే మొత్తం జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానాన్ని గెలిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ తో కలుపుకుని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అసెంబ్లీ పరిధిలో రెండు వర్గాలు ఉంటే వారిని కో ఆర్డినేట్ చేసి సమస్యలను పరిష్కారించుకోవాలని సూచించారని సమాచారం. అంతేకాదు బాగా పనిచేయని ఇంచార్జిల విషయంలో కూడా ఒకటికి పదిసార్లు పరిశీలన చేసి..ఆ తర్వాత వారు దారికి రాకపోతే మార్చేసే విషయంలోనూ మీదే కీలకపాత్ర అన్నారు.జగన్ ఇంతలా వారి మీదనే ఎందుకు బాధ్యతలు మోపుతున్నారన్న చర్చ పార్టీ నేతల్లో మొదలైందట. పీఏసీ సభ్యులకూ ఇదే విధంగా సూచించారట. అలాగే జిల్లా అధ్యక్షుల విషయంలో ఈ విధంగానే చెబుతున్నారు. దీంతో జగన్ అధికారాలను వికేంద్రీకరించి పార్టీని గ్రాస్ రూట్ లెవెల్ దాకా తీసుకెళ్ళాలని అనుకుంటున్నారా అన్న చర్చ సాగుతోంది. పార్టీ అధినేత జగన్ అన్నీ ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోంది.ఒకవైపు వైసీపీ ముఖ్య నేతలు వరుసగా అరెస్ట్ అవుతున్నారు. పైనున్న పెద్దలు దాకా కూడా ఈ అరెస్టులు రావచ్చు అన్న చర్చ సైతం పార్టీలో సాగుతోందట. అందుకే జగన్ అన్నీ చూసుకునే పార్టీని సమిష్టిగా నాయకులు అంతా కలసి నడిపే విధంగా ఈ కొత్త రకమైన రూపుని పార్టీకి అందిస్తున్నారని అంటున్నారు. ఏవైనా అనుకోని అవాంతరాలు ఏర్పడినా ఇబ్బందులు లేకుండా పార్టీ ముందుకు సాగాలని జగన్ ఆలోచిస్తున్నారని అంటున్నారు. పార్టీలో గత పరిస్థితులు ఇపుడు లేవని..అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారనే గుసగుసలు పార్టీవర్గాల్లో విన్పిస్తున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తట్టుకుని నిలబడేలా క్యాడర్ బేస్డ్ గా లీడర్ ఓరియేంటెడ్ గా పార్టీని తీర్చిదిద్దాలని జగన్ చూస్తున్నారని టాక్. మరి ఈ కొత్త రకమైన విధానం సక్సెస్ అయితే ఓకే గానీ, చిక్కల్లా అందరికీ బాధ్యతలు ఇస్తే ఎవరు ఏంచేస్తారో అన్న సందేహం పార్టీ అధినేత జగన్ ను వెంటాడుతోందట. ఏది ఏమైనా వైసీపీ అధినాయకత్వం పార్టీని పటిష్టపరిచేందుకు సరికొత్త ఆలోచనలు చేస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ నడుస్తోంది

# టచ్ మీ నాట్ గా పవన్

గుంటూరు, మే 2, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజకీయాలను బాగానే అలవర్చుకున్నారు. టచ్ మి నాట్ గా ఉండటానికి అనేక కారణాలున్నాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి కనుచూపు మేరలో బాగుపడే అవకాశం కనిపించడం లేదు. అప్పులు చేయాలి. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలన్నా, నాలుగేళ్ల పాటు కొనసాగించాలన్నా చాలా కష్టమే. ఇప్పుడు సహకరించినట్లు కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ లో సహకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే దాని పరిమితులు దానికి ఉంటాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ మరింత టైట్ చేసే అవకాశం కేంద్రంలో కనిపిస్తుంది. తనపరిమితమవుతూ.. అందుకే పవన్ కల్యాణ్ ప్రతి విషయంలో పూసుకుని తిరగకుండా తన శాఖకే పరిమితమవ్వాలని నిర్ణయించుకున్నారు. కూటమి ప్రభుత్వమని అంటున్నా అది పూర్తిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడానికే వదిలేశారు. అంటే మంచి జరిగినా, చెడు జరిగినా అది చంద్రబాబు నాయుడు ఖాతాలోకే వెళుతుంది. అమరావతి విషయాన్ని తీసుకుంటే ఇంత నిధులు పెట్టి ఎందుకు ఖర్చు చేయడం అన్న ప్రశ్న జనసేనానిలోనూ ఉంది. కానీ అదే అమరావతి సక్సెస్ అయితే? అదే సంపద సృష్టించే కేంద్రంగా మారితే? అందుకే ఆయన ప్రతి విషయంలో మౌనం పాటించినట్లే రాజధాని అమరావతి నిర్మాణం విషయంలోనూ మౌనంగా ఉండాలని నిర్ణయించారట. మళ్లీ భూసేకరణపై... ఇటీవల చంద్రబాబు నాయుడు అమరావతి రైతులతో సమావేశమై మరో నలభై నాలుగు వేల ఎకరాల సమీకరణను చేయాలని, గ్రీన్ కోర్ ఎయిర్ పోర్టుతో పాటు అనేక వాటికి భూమి అవసరమని ఆయన రైతులతో చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తొలుత సేకరించిన 33 వేల ఎకరాలే ఎందుకని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ దానికి తోడు నలభై నాలుగు వేల ఎకరాలు సేకరించాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని కూడా తప్పుపట్టలేదు. అలాగే బహిరంగంగా సమర్థించలేదంటున్నారు. మనకు సంబంధం లేని విషయంగా ఆయన వ్యవహరిస్తున్నట్లే కనపడుతుంది. భవిష్యత్ లో బూమ్ రాంగ్ అయినా తాను సమర్థించలేదని చెప్పుకోవడానికి వీలవుతుందని సైలెంట్ గా ఉన్నారనిపిస్తుంది. . ఎంత సింహాచలం ఘటనపై... ఒక్క అమరావతి మాత్రమే కాదు.. ఏ ఘటన జరిగినా పెద్దగా ఆయన స్పందించడం లేదు. తిరుమలలో తొక్కిసలాట జరిగినప్పుడు అక్కడకు వెళ్లి ఊగిపోయిన పవన్ కల్యాణ్ నిన్న సింహాచలంలో గోడకూలి ఏడుగురు మరణిస్తే అక్కడకు వెళ్లకపోవడానికి కూడా కారణమదే అంటున్నారు. తాను అక్కడకు వెళితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాల్సి వస్తుందని, అందుకే అక్కడకు వెళ్లకుండా కామ్ గా ఉండి జరిగిన ఘటనను మాత్రం ఖండించారు. విచారాన్ని వెలిబుచ్చారు. పైగా హోంమంత్రి వంగలపూడి అనితను కూడా అక్కడ ఘటన జరిగిన తర్వాత తీసుకున్న చర్యలపై ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. దీన్ని బట్టి పవన్ కల్యాణ్ కొంత దూరంగా ఉంటూనే పరిస్థితిని బట్టి తన మూవ్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుందని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు.

## గిరిజనులకు తప్పని డోలి కష్టాలు

## మార్గమధ్యలో ప్రసవం

విజయనగరం జిల్లా, శృంగవరపుకోట మండలం రేగపుణ్యగిరి గిరిజనులకు డోలి మోతలు తప్పడంలేదు. దారి మధ్యలో డెలివరీ రేగపుణ్యగిరి గిరిశికర గ్రామములో గురువారం ఫంగి సీతమ్మ అను గర్భిణి స్త్రీని పురిటి నొప్పులతో బాధ పడుతుండగా భర్త నర్సింగరావు మరికొందరు గిరిజనులు కలిసి డోలీ కట్టి ఏస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి మోసుకు వెళుతుండగా ఆమె మధ్యలోనే డెలివరీ అయ్యింది.ఆడబిడ్డను ప్రసవించింది. పుణ్యగిరి కాలేజీ వద్దకు తల్లి బిడ్డను డోలిలో మోసుకొని రాగా అక్కడ నుంచి 108 అంబులెన్సు లొ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గిరిజన బాలింత కు డాక్టర్లు మెరుగయిన వైద్యం అందించారు, రేగపుణ్యగిరి రోడ్ కి కూటమి ప్రభుత్వం 4కోట్లు నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టరు, పంచాయతీరాజ్ ఇంజనీర్స్ నిర్లక్ష్యము వల్ల బిటి రోడ్ పనులు నత్తనడక సాగుతున్నాయి. ఇటీవలి ఐటీడీఏ సమావేశములో గిరిజన మంత్రి సంధ్యారాణి ఫారెస్ట్ అనుమతులు కూడా ఇప్పించారు. రేగపుణ్యగిరి గిరిజనులకు,డోలిమోతలు ,మరణాలు, తప్పాలంటే సత్వరమే రోడ్ పనులువేగవంతం చేయాలని అధికారులకు ఈ గిరిజనులు కోరుతున్నారు.

# జగన్ అందుకే దూరమా



గుంటూరు, మే 2, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రధాని మోదీ పర్యటనకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అయితే జగన్ తీసుకున్న నిర్ణయం ఎంత వరకూ కరెక్ట్ అన్న ప్రశ్న తలెత్తుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తుంటే ప్రధాని మోదీని కలిసే అవకాశాన్ని జగన్ తనంతట తానే వదులుకున్నారని కొందరు అంటున్నారు. అదే సమయంలో దూరంగా ఉండటమే మేలన్న అభిప్రాయమూ వ్యక్తమవుతుంది. రాజధాని అమరావతి పనులకు శంకుస్థాపనలు చేయడానికి ప్రధాని మోదీ వచ్చారు.అమరావతికి చేరుకుని కేవలం గంట నుంచి రెండు గంటలు మాత్రమే జగన్ తాడేపల్లిలోని తన ఇంట్లోనే ఉన్న జగన్ గురువారం సాయంత్రం బెంగళూరుకు బయలుదేరి వెళ్లడంతో ఆయన ప్రధానిమోదీ పర్యటనకు హాజరు కూకడదని నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతుంది. ప్రొటోకాల్ అధికారులు జగన్ కు ప్రధాని మోదీ సభకు రావాలని ఆహ్వాన పత్రికను అందించడానికి తాడేపల్లి ఇంటికి వెళ్లినా జగన్ అందుబాటులో లేరని చెప్పడంతో దానిని ఆయన పీఏకు ఇచ్చి వచ్చారు. . సాయంత్రం 5.30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి ఎనిమిది గంటలకు బెంగళూరుకు చేరుకోనుకున్నారు. జగన్ ప్రధాని మోదీ పర్యటనకు దూరంగా ఉండటానికి అనేక కారణాలున్నాయి.మామూలుగా పర్యటనకు వస్తే హాజరయినా పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ తాను వ్యతిరేకించిన చోట అదే.. రాజధాని నిర్మాణాన్ని ఐదేళ్ల పాటు పక్కన పెట్టి, మూడు రాజధానులంటూ నినాదాన్ని అందుకున్న తాను ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడమే మంచిదన్న అభిప్రాయానికి జగన్ వచ్చి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. ఒకవేళ ప్రధాని నరేంద్ర మోదీ కోసం వెళ్లి అవమానాల పాలు కావాల్సి వస్తుందేమోనన్న భయం కూడా జగన్ లో ఉంది. అందులోనూ తనకు నచ్చని, మెచ్చని అమరావతి పనులను ప్రారంభించే పనులకు హాజరైతే భవిష్యత్ లో రాజధాని విషయంలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి కుదరదన్న భావనతోనే జగన్ దూరంగా ఉన్నారని అంటున్నారు. జగన్ గా తాను వెళ్లినా.. వెళ్లకపోయినా అక్కడ పట్టించుకునే వారు పెద్దగా ఉండరు. అదే సమయంలో తాను హాజరయితే గత ఐదేళ్లు తాను చెప్పిన దానికి విలువ లేకుండా పోతుంది. మూడు రాజధానులంటూ వచ్చి అమరావతి పనుల నిర్మాణానికి ఎలా వచ్చారంటూ భవిష్యత్ లో జగన్ ను ప్రశ్నించే అవకాశం కూడా ఉంటుంది. అందుకే జగన్ ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమానికి దూరంగా ఉండటమే మేలు అని నిర్ణయించుకుని ఒకరోజు ముందుగానే బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. రానున్న కాలంలో అమరావతి లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తనకు సంబంధం లేదన్న విషయాన్ని ఆయన స్పష్టం చేయడానికి అవకాశం దొరుకుతుందని కూడా అంచనా వేసుకుని ఆయన విమానమెక్కి వెళ్లిపోతున్నారట.

# 75 ఏళ్లలోనూ... ఏం స్టామినా

తిరుపతి, మే 2, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకే నాలుగు సార్లు ముఖ్యమంత్రి కాగలిగారు. ఆయన నిత్యం జనంలో ఉండేందుకు ఇష్టపడతారు. ఎన్నడూ పార్టీ కార్యాలయంలోనో, తన ఆఫీసులోనో కూర్చుని ఉండటం ఆయనకు చేతకాదు. 1995లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ అదే జరుగుతుంది. వయసు పెరిగే కొద్దీ కొంత అలసట తో పాటు అలసత్వం కూడా వస్తుంది. కానీ చంద్రబాబు లో ఈ రెండు కానరావు. ఒకరకంగా అదే చంద్రబాబు నాయుడు సక్సెస్ సీక్రెట్ అని చెప్పాలి. ప్రజల్లో ఉండాలని పరితపించడమంటే మామూలు విషయం కాదు. తాను చేయలేని విషయాలను చేయలేనని చెప్పే గట్స్ కూడా లీడర్ అనే వారికి ఉండాలి. అది చంద్రబాబులో పుష్కలంగా ఉన్నాయి. 1995లో అంటే అప్పుడు కొద్దిగా ఓపిగ్గా ఉండబట్టి ప్రతి రోజూ జిల్లాలు తిరిగే వారు. రోజుకు పద్దెనిమిది గంటలు పనిసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. 24 బై 7 అందుబాటులో ఉండేందుకే ప్రయత్నిస్తారు. ఇటీవల తన పుట్టిన రోజు వేడుకలను జరపుకునేందుకు యూరప్ పర్యటనకు వెళ్లి ఐదు రోజులు గడిపి ఢిల్లీకి వచ్చారు. అర్ధరాత్రి ఢిల్లీకి చేరినా ఉదయం నుంచి కేంద్ర మంత్రులతో వరసగా సమావేశమై రాష్ట్రాభివృద్ధికి సంబంధించి, అనేక ప్రాజెక్టుల గురించి చర్చించారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఒంగోలులో హత్యకు గురయిన వీరయ్య చౌదరి అంతిమ సంస్కారంలో పాల్గొనేందుకు ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి మళ్లీ విశాఖకు వెళ్లి కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి భౌతిక కాయానికి నివాళులర్పించారు.నిజానికి ఈ పనులు ఆయన చేయకపోయినా పార్టీ నేతలను లేదా లోకేశ్ ను పంపే వీలుంది. కానీ చంద్రబాబు మాత్రం స్వయంగా వెళ్లి ఈ రెండు ఘటనలకు హాజరై వచ్చిన విషయం అందరినీ అబ్బుర పర్చింది. ఈ స్టామినా నేటి యువతరం నేతలకు ఎందుకు లేదు? అన్న కామెంట్స్ బలంగా వినిపించాయి. ఆయన ఓపికకు హేట్సాఫ్ చెప్పితీరాల్సిందేనని అంటున్నారు. మొన్నటి వరకూ అంటే గత ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా ఇలా పర్యటనలు చేయలేదు. తక్కువలో తక్కువగా ఏదైనా బహిరంగ సభకు మాత్రమే హాజరయ్యేవారు. కానీ చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తల హత్య జరిగినా, మరో ఘటన జరిగినా తానే స్వయంగా వెళ్లి పాల్గొనడంతో ఆయన పట్ల మరింత క్రేజ్ పెరగడానికి కారణమయింది. ఫస్ట్ తారీఖు వచ్చిందంటే చాలు... ఇక మొదటి తేదీ వచ్చిందంటే చాటు... చంద్రబాబు కాళ్లు ఒక పట్టాన నిలవవు. నిజానికి తాను స్వయంగా వెళ్లి పింఛన్లు అందచేయాల్సిన అవసరం ఏమీ లేదు. ఎందుకంటే పింఛను మొత్తాన్ని తాను వచ్చిన తర్వాతనే ఒక్కసారిగా నాలుగు వేల రూపాయలకు పెంచారు. దీనికి పెద్దగా ప్రచారం చేసుకోవాల్సిన అవసరమూ లేదు. అయినా సరే ప్రతినెల మొదటి తారీఖు వచ్చిందంటే చాలు.. వెంటనే ఏదో ఒక జిల్లాలో వాలిపోతారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు ఇంటికి వెళ్లి పింఛను ఇస్తారు. అంతటితో ఆగకుండా వారి ఇంట్లోనే టీ తయారు చేసి అందరికీ ఇస్తారు. ఈరోజు కూడా ఆయన నెల్లూరు జిల్లా పర్యటనకు వెళుతున్నారు. వాస్తవానికి రేపు మోదీ పర్యటన ఉన్నందున తాను వెళ్లకుండా ఉండే అవకాశమున్నప్పటికీ తన డైరీని మాత్రం ఆయన మార్చరే మార్చరు. అందుకు నేడు నెల్లూరు జిల్లాలో పర్యటించడమే ఉదాహరణ. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ప్రచారం కోసమే చేస్తున్నారని విమర్శలున్నప్పటికీ ఆ ఓపిక దేశంలో ఏ రాష్ట్రంలోని ముఖ్యమంత్రికి లేదని స్పష్టంగా చెప్పొచ్చు.

# సాకే శైలజకు కీలక బాధ్యతలు

అనంతపురం మే 2,అనంతపురం జిల్లాలో కీలక నియోజకవర్గంగా ఉన్న సింగనమలకు ఇన్చార్జిగా పిసిసి మాజీ అధ్యక్షుడు సాకే శైలజా నాథ్ ను నియమించారు. తద్వారా ఇక నుంచి రాజకీయంగా దూకుడు నిర్ణయాలు తీసుకుంటానని సంకేతాలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన శైలజానాథ్ ఇటీవల రాజీనామా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ దూకుడు కనబరుస్తున్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. అందుకు అనుగుణంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీకి పెద్ద నేతలు గుడ్ బై చెబుతున్నా.. జగన్మోహన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గడం లేదు. నూతన నియామకాలతో దూకుడు తనాన్ని ప్రదర్శిస్తున్నారు. అనంతపురం జిల్లాలో కీలక నియోజకవర్గంగా ఉన్న సింగనమలకు ఇన్చార్జిగా పిసిసి మాజీ అధ్యక్షుడు సాకే శైలజా నాథ్ ను నియమించారు. తద్వారా ఇక నుంచి రాజకీయంగా దూకుడు నిర్ణయాలు తీసుకుంటానని సంకేతాలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన శైలజానాథ్ ఇటీవల రాజీనామా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి రాయలసీమ వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2014 ఎన్నికల్లో టిడిపి కంటే ఎక్కువ సీట్లు రాయలసీమలో వైసిపి దక్కించుకుంది. 2019లో అయితే మూడు సీట్లు తప్పించి అన్ని స్థానాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కానీ 2024 వచ్చేసరికి సీన్ మారింది. అయితే అనంతపురం జిల్లా మాత్రం ఎప్పుడు ఇబ్బందికరంగా మారుతోంది. అందుకే అక్కడ పాగా వేయాలంటే కీలక నేతలను మచ్చిక చేసుకోవాలని చూశారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగానే సాకే శైలజానాథ్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకున్నారు. మరో పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది.సాకే శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేశారు. 2004లో సింగనమల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2009లో రెండోసారి గెలిచి సత్తా చాటారు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సాకే శైలజనాథ్ మంత్రిగా కూడా వ్యవహరించారు. 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. అయినా సరే అదే పార్టీలో కొనసాగారు శైలజనాథ్. కాంగ్రెస్ హై కమాండ్ శైలజానాద్కు పిసిసి అధ్యక్ష పదవి కూడా అప్పగించింది. అయితే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ఏమాత్రం ప్రభావం చూపలేదు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరితేనే ప్రయోజనం అని సాకే శైలజనాథ్ భావించారు. కొద్ది నెలల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సాకే శైలజనాథ్ సేవలను వినియోగించుకోవాలని చూశారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో కూడా ఆయనకు చోటిచ్చారు. తాజాగా సింగనమల వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమించారు. 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమలలో ఓడిపోయింది. 2019లో మాత్రం జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికల్లో పద్మావతిని కాదని వీరాంజనేయులకు ఇక్కడ వైసిపి టికెట్ ఇచ్చారు. కూటమి ప్రభంజనంలో వీరాంజనేయులు ఓడిపోయారు. అయితే ఎప్పటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా వీరాంజనేయులు ఉండేవారు. ఆయనను కాదని ఇప్పుడు సాకే శైలజానాథ్ ను ఇన్చార్జిగా నియమించారు జగన్మోహన్ రెడ్డి

# కూటమి ప్రభుత్వానికి వెంటాడుతున్న ప్రమాదాలు

విశాఖపట్టణం, మే 2, ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయింది. పాలనాపరంగా ఇప్పుడిప్పుడే ప్రభుత్వం కుదుటపడుతోంది. మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భావిస్తోంది. అదే సమయంలో అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధపడింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయి. ఇటువంటి సమయంలో ఏపీలో విపత్తులు, వివాదాలు, ప్రమాదాలు ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పది నెలల్లోనే ఏపీ ప్రభుత్వం చాలా రకాల విపత్తులను ఎదుర్కొంది. ప్రభుత్వానికి అవి సవాల్ గా మారాయి. అయినా సరే కూటమి ప్రభుత్వం తట్టుకొని ముందుకు సాగుతోంది. సహజంగానే విపత్తులను, ప్రమాదాలను ప్రతిపక్షం రాజకీయాలు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం జరుగుతున్నది అదే.గత ఏడాది జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సెప్టెంబర్లో విజయవాడను బుడమేరు ముంచేసింది. దీంతో వేలాది కుటుంబాలు వరదల్లో చిక్కుకున్నాయి. లక్షలాదిమంది నిరాశ్రయులు అయ్యారు. కనీసం ఆహారం కూడా వారికి దొరకని పరిస్థితి. అటువంటి సమయంలో సీఎం చంద్రబాబు నేనున్నాను అంటూ బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. రోజుల తరబడి విజయవాడలోనే మకాం వేసి బాధితులకు స్వయంగా వరద నీటిలోనే వెళ్లి పరామర్శించారు. వారికి అన్ని విధాల సాయం చేశారు. రాత్రికి రాత్రి వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు చేసిన ప్రయత్నాలు వర్కౌట్ అయ్యాయి. అయితే ఈ కష్టం నుంచి బయటపడే క్రమంలో.. ఏలూరులోని ఎర్ర కాలువ పొంగింది. వేలాది ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. దీంతో ఇబ్బందులు తప్పలేదు.అటు తర్వాత ఫార్మా కంపెనీల్లో వరుస ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. విశాఖ జిల్లా అచ్యుతాపురం సమీపంలో ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఉద్యోగులతో పాటు కార్మికులు చనిపోయారు. అటు తర్వాత కాకినాడలోని పరిశ్రమలో సైతం ప్రమాదం చోటుచేసుకుంది. బాధిత కుటుంబాల పరామర్శ, వారికి పరిహారం అందించడంలో ప్రభుత్వం ముందంజలో నిలిచింది. క్యాబినెట్ మంత్రులు సైతం నేరుగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ప్రభుత్వపరంగా అండగా నిలిచారు.ఈ ఏడాది జనవరిలో తిరుమల వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల పంపిణీలో అపశృతి జరిగింది. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు చనిపోయారు. ఇది పెను వివాదానికి దారితీసింది. మృతుల కుటుంబాలకు టీటీడీతో పాటు ప్రభుత్వం అండగా నిలిచింది. పరిహారం కూడా అందించింది. అంతకుముందు టీటీడీ లడ్డు ప్రసాదం వివాదం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. మరోవైపు తూర్పుగోదావరి జిల్లాలో బాణాసంచా పేలుడు కారణంగా 8 మంది చనిపోయారు. తాజాగా సింహాచలంలో జరిగిన ఘటనలో భక్తులు మరణించారు. ఇప్పుడు వారికి ప్రభుత్వం పరిహారం కూడా అందించింది. ప్రభుత్వం పాలనలో మునిగి తేలుతున్న తరుణంలో ఇలా ప్రమాదాలు, వివాదాలు, విపత్తులు.. తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయి. మరి వీటన్నింటినీ తట్టుకొని కూటమి ప్రభుత్వం ఎలా నిలబడుతుందో చూడాలి.

## నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం -పత్రికారంగంలో శ్రమిస్తున్న పాత్రికేయులకు శుభాకాంక్షలు




ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం పత్రికారంగం. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని మే 3 వ తేదీన యునెస్కో నిర్వహిస్తుంది. ఆఫ్రికా ఖండంలోని నమీబియా దేశపు విండ హోక్ నగరంలో 1991 ఏప్రిల్ 29 నుండి మే 3 వ తేదీవరకు యునెస్కో నిర్వహించిన సమావేశంలో పత్రికా స్వేచ్ఛకు సంబంధించి పలు తీర్మానాలు చేశారు. స్వేచ్ఛాయుతమైన,స్వాతంత్ర్యమైన, ప్రపంచవ్యాప్తంగా బహుళ జాతుల సమన్వయానికి మాధ్యమంగా, ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి, ఆర్థికాభివృద్ధికీ, పౌరుల ప్రాథమిక హక్కుయైన పత్రికా స్వేచ్ఛ పరిఢవిల్లడం అవసరం. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రపంచ పత్రికా దినోత్సవాన్ని డిసెంబర్ 1993 లో ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి 19వ ఆర్టికల్ లోనే పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన మూలాలు ఇమిడి ఉన్నాయి. "భావ స్వేచ్ఛ, ప్రకటన, స్వేచ్ఛగా అభిప్రాయాలను కల్గియుండటం ప్రపంచంలోని ప్రతీ పౌరుని ప్రాథమిక హక్కు. ఈ హక్కుల ఇతరుల దయా దాక్షిణ్యాలతో వచ్చినవి కావు. జన్మతో స్వతఃసిద్ధంగా సంక్రమించినవి. (మన రాజ్యాంగంలో కూడా ప్రాథమిక హక్కులను చర్చించింది 19అధికరణంలోనే) రాజకీయాలలోనూ, పరిపాలనలోనూ స్వచ్ఛత విలసిల్లడానికీ, పరుగెత్తేకాలంతో సమాంతరంగా ప్రజల ముంగిటికి వార్తలు అందించే విలేకరులు ప్రతీ దినం ఎన్నో దాడులను, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు జైళ్ల పాలవుతున్నారు, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంకొందరి వివరాలు తెలియకుండ పోతున్నాయి. పత్రికాస్వేచ్ఛా హరణంలో ఇరాక్ ప్రథమ స్థానాన్ని సంపాదిస్తే భారతదేశం 8వ స్థానంలో ఉంది.పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలోకానీ, సమాజంలోకానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయడమే. పత్రికా స్వేచ్ఛా పారదర్శకతను తద్వారా సుపరిపాలనను పెంపొందిస్తుంది. పత్రీకా స్వేచ్ఛ అవగాహన, విజ్ఞానాలను అనుసంధానం చేసే వారధి వంటిది. జాతులు, సంస్కృతుల మధ్య భావ మార్పిడికి, వాటి అభివృద్ధికి పత్రికలు, పత్రికా స్వేచ్ఛా తప్పనిసరి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రమాదపుటంచుల్లో వార్తలు సేకరించే విలేకరులకు (లేదా మరిణించిన విలేకరులకు) యునెస్కో/ గ్యూలెర్మో కనో ప్రపంచ పత్రికా స్వేచ్ఛా బహుమతిని ప్రదానం చేస్తారు. కొలంబియాకు చెందిన గ్యూలెర్మో కనో అనే విలేకరి డ్రగ్ మాఫియాను ఎండగడుతూ 1986లో తన పత్రికా కార్యాలయం ఎదుటనే హత్యకు గురయ్యాడు. గ్యూలెర్మో కనో సంస్మరణార్థం ఏర్పాటుచేసిన ఈ బహుమతి విలువ వి25000 (అమెరికా డాలర్లు) ప్రజలకోసం, పత్రికా స్వేచ్ఛాకోసం కృషిచేస్తున మన పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ, అసువులు బాసిన సంపాదకులకు, విలేకరులకు ఈ రోజున నివాళులర్పించడం మన కనీస ధర్మం.

## సైబర్ ఉచ్చులో చదువుకున్నవాళ్లే ఎక్కువ

**హైదరాబాద్,మే 2,** హైదరబాద్ మియాపూర్కు చెందిన 40 ఏళ్ల ఐటీ ఉద్యోగి, ఇన్స్టాగ్రామ్లో వచ్చిన ఓ యాడ్ ద్వారా ట్రేడింగ్ స్కామ్కు గురై ?38.62 లక్షలు కోల్పోయాడు. వ్యాపారంలో ?1.3 కోట్లు లాభాలుగా చూపించినా, అతని ఖాతాలో జమయిన మొత్తం కేవలం ?200 మాత్రమే. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాధితుడు మొదట ఓ వాట్సాప్ గ్రూప్లో చేరాడు. ఈ గ్రూప్లో "ప్రియా శర్మ"గా తాను పరిచయం చేసుకున్న యువతి అతనికి ట్రేడింగ్ గురించీ, అధిక లాభాలు పొందే పద్ధతుల గురించీ వివరించింది. ఆమె అతనికి "యాఐ ఇన్వెస్ట్మెంట్ కంపెనీ" అనే యాప్ ఉపయోగించమని సూచించింది. దీనివల్ల బ్లాక్ ట్రేడ్స్, అప్పర్ సర్క్యూట్ స్టాక్స్ వంటి విషయాల్లో మోహపూరితమైన వ్యూహాలతో అతన్ని పెట్టుబడి పెట్టించేందుకు ప్రోత్సహించిందివాట్సాప్ గ్రూప్లో వేరే సభ్యుల ద్వారా ఇచ్చిన టెస్ట్మోనియల్స్, స్క్రీన్షాట్లతో ఆకర్షితుడైన బాధితుడు తొలుత ?50,000 పెట్టుబడి పెట్టి, తరువాత నెమ్మదిగా పెంచుతూ మొత్తం ?14.87 లక్షలు పెట్టాడు. మొత్తంగా అతను తన ఖాతా మరియు భార్య ఖాతా ద్వారా ?38.62 లక్షలు ట్రాన్స్ఫర్ చేశాడు.ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ప్రియా అతనికి ?1 కోటి లాభాలు వచ్చాయని చెప్పింది. కానీ, ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకునేందుకు ముందు, ?18 లక్షలు ట్యాక్స్ క్లీయరెన్స్ పేరుతో డిమాండ్ చేసింది. బాధితుడు ఈ మొత్తం తన లాభాల నుంచి తీసుకోమని అడిగినప్పుడు, ఆమె దానికి అంగీకరించకుండా.. ట్యాక్స్ను వేరుగా చెల్లించాల్సిందేనని చెప్పింది.ఇంకొక సంఘటనలో, హైదరాబాద్కు చెందిన 55 ఏళ్ల వ్యక్తిని ఇండియామార్ట్ అనే వాణిజ్య వెబ్సైట్లో ట్రాన్స్మిషన్ లైన్ టూల్స్ కోసం వెతుకుతున్న సమయంలో, మోసగాళ్లు ?1,17,646కు మోసగించారు. జూ ఎంటర్ప్రైజెస్ అనే పేరుతో పర్సనల్ జాయింట్ అకౌంట్కు చెందినట్లుగా తమను పరిచయం చేసుకున్నారు. బాధితుడికి ఫోన్లో మాట్లాడి పర్చేజ్ ఆర్డర్ పంపించారు.ఏప్రిల్ 5న ?1,17,646 చెల్లింపును బాధితుడు చేశాడు. అయితే అప్పటి నుంచి అతనికి ఎటువంటి సరుకు రాలేదు. ఫాలో అప్లో, మోసగాళు వాట్సాప్ ద్వారా మరిన్ని నకిలీ రసీదులు, షిప్పింగ్ డాక్యుమెంట్లు పంపించారు.సిటీ సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి మాట్లాడుతూ, "బాధితుల ఫిర్యాదుల ఆధారంగా మోసగాళ్లను గుర్తించే పనిలో ఉన్నాం" అన్నారు. ఇలాంటి నేరు జరిగినప్పుడు వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు

## ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలని ఏజెన్సీ బంద్

ఏలూరు గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పలు గిరిజన సంఘాలు ఏజెన్సీ బంద్ కి పిలుపునిచ్చాయి. బంద్ లో భాగంగా బుట్టాయగూడెం, జీలుగుమిల్లి ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రశాంతంగా బంద్ కొనసాగింది. పలు వర్తక సంఘాలు తమ దుకాణాలను మూసివేసి స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి.

# కవ్వింపు చర్యలకు పాకిస్తాన్... సంయమనం పాటిస్తున్న భారత్

ఉగ్రదాడిపై పశ్చాత్తాపం వ్యక్తం చేయడం మానేసి భారత్తో పాకిస్థాన్ కయ్యానికి కాలు దువ్వుతున్నది. పహల్గాం దాడి తర్వాత ఇరు దేశాలమధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో పాక్ సైన్యంతోపాటు ఆ దేశ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతూ భారత్ను మరింత రెచ్చ గొడుతున్నారు.పాక్ రక్షణమంత్రి ఖవాజా మహమ్మద్ ఆసీఫ్ ఇటీవల స్థానిక మీడియాతో మాట్లాడుతూ పాకిస్థాన్పై భారత్ సైన్యంతో దాడి చేసే అవకాశం ఉందని, అదే జరిగితే అణ్వాయుధాలను ఉపయోగించాల్సి వస్తుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమపై రానున్న 24 గంటల్లో సైనిక చర్య చేపట్టేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోందంటూ ఆ దేశ సమాచార శాఖమంత్రి అతవుల్లా తరార్ అక్కసు వెళ్లగక్కారు.పహల్గాం ఉగ్రదాడిపై స్పందించేందుకు భద్రతా దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన తర్వాత అతవుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ సరిహద్దు వెంబడి కొద్ది రోజులుగా కాల్పులు జరుపుతూ భారత సైన్యాన్ని కవ్విస్తోంది. తమ వైఫల్యాల నుంచి ప్రపంచం దృష్టి మరల్చడానికే పాక్ ఇదంతా చేస్తున్నట్టు పరిస్థితులనుబట్టి అర్థమవుతున్నది.బైసరన్ లోయలో పర్యాటకులపై కాల్పులకు పాల్పడ్డ ఐదుగురు ముష్కరుల్లో అదిల్ హుస్సేన్ థాకేర్, అలీ భాయ్, హషీమ్ ముసా అనే ముగ్గురు పాకిస్థాన్ పౌరులుగా దర్యాప్తులో తేలింది. హషీమ్ ముసా గతంలో పాక్ సైన్యం ప్రత్యేక దళంలో కమాండో హోదాలో పని చేశాడని, ఉగ్రవాద కార్యకలాపాల్లో శిక్షణ తీసుకోవడంతోపాటు పాక్ గడ్డమీద నుంచి తన కార్యకలాపాలను స్వేచ్ఛగా నిర్వర్తిస్తున్న లష్కరే తోయిబా ఉగ్రసంస్థతో అతడికి సంబంధాలు ఉన్నయనే విషయాలు దర్యాప్తులో వెల్లడయ్యాయి.ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందన్న వార్తలను గత కొన్నేళ్లుగా ఖండిస్తున్న పాక్ ఇప్పుడు ఆ విషయాన్ని బహిరంగంగానే ఒప్పుకుంది. ఇటీవల ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న పాక్ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'అమెరికా, బ్రిటన్సహా పశ్చిమ దేశాల కోసమే మూడు దశబ్దాలపాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం' అన్నాడు.ఆ దేశ మంత్రుల మాటలు, దర్యాప్తులో బయటపడ్డ విషయాలతో భారత్లో జరిగిన ఉగ్రదాడుల వెనుక పాకిస్థాన్ హస్తముందనే విషయం తేటతెల్లమైంది. అందువల్ల అంతర్గత వైఫల్యాలు, ఉగ్రదాడిలో తమ పాత్రనుంచి ప్రపంచం దృష్టిని మరల్చడంపై పాకిస్థాన్ ఇప్పుడు దృష్టి పెట్టినట్టు తెలుస్తున్నది. ఇందులో భాగంగానే పాక్ మంత్రులు, ఆ సైన్యం పదేపదే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నట్టు అర్థమవుతున్నది.పాక్ రెచ్చగొట్టినంత మాత్రాన రెచ్చిపోకుండా భారత్ చాలా పరిణతితో వ్యవహరిస్తూ సంయమనం పాటిస్తున్నది. బుధవారం ప్రధాని మోదీ అధ్యక్షతన సూపర్ క్యాబినెట్, భద్రతా వ్యవహారాల క్యాబినెట్, ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ, కేంద్ర క్యాబినెట్ సమావేశమైనాయి. పహల్గామ్ ఉగ్రదాడి కేసులో ఇప్పటి వరకు 2500 మంది అనుమానితులను ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. అందులో సుమారు 186 మందిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తోంది. ఉగ్ర ఘటనకు ముందు, ఘటన జరిగిన రోజు బైసరన్ వ్యాలీలో ఉన్న పర్యాటకులు, ప్రత్యక్ష సాక్షులు, జిప్ లైన్ ఆపరేటర్లు,హోటల్ యజమానులు, టూరిస్ట్ గైడ్స్, పర్యాటకులు ఇచ్చిన వాంగ్మూలాలు, పర్యాటకులు తీసిన వీడియోల ఆధారంగా కేసు దర్యాప్తు ముందుకు తీసుకెళ్తోంది. అందులో భాగంగానే పాక్ ఉగ్రవాదులకు సహకరించే స్థానిక ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ దాదాపు 20 మందిని ఎన్ ఐఏ అరెస్ట్ చేసింది. అందులో నలుగురు పాకిస్తాన్ ఉగ్రవాదులకు సహాయం చేశారని ఎన్ ఐఏ దర్యాప్తులో వెల్లడైంది. దాడికి రెండు రోజుల ముందు ఉగ్రవాదులు బైసరన్ లోయలో ఉన్నారని ఎన్ ఐఏ గుర్తించింది. ఏప్రిల్ 15న ఉగ్రవాదులు పహల్గామ్ చేరుకున్నారని, రెండు రోజుల పాటు బైసరన్ వ్యాలీలో ఉన్నారని వర్గాలు గుర్తించాయి.ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగిన బైసరన్ లోయ కాల్పుల్లో 28 మంది పర్యాటకులు చనిపోయారు..అయితే ఉగ్రవాదుల లక్ష్యం భారీ ప్రాణ నష్టం ఈ ఒక్క ప్రాంతమే కాకుండా మరో మూడు ప్రదేశాల్లో ఉగ్రవాదులు రెక్కీ నిర్వహించినట్లు ఎన్ ఐఏ దర్యాప్తులో తేలింది. అరు లోయ, అమ్యూజ్మెంట్ పార్క్, బేతాబ్ లోయ ఈ మూడు ప్రదేశాలు లక్ష్యంగా ఉన్నప్పటికీ భద్రతా కారణాల దృష్ట్యా, దాడి జరపలేకపోయారని ఎన్ ఐఏ దర్యాప్తులో తేలింది. లోయలో మూడు సాటిలైట్ ఫోన్లను ఉపయోగించినట్లు.. వాటి సిగ్నల్ ఆధారాలను ఎన్ ఐఏ సేకరించింది. ప్రస్తుతం పెహల్గాం చేరుకున్న ఎన్ ఐఏడీజీ సదానంద డేట్ సహాఉన్నతాధికారులు కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారుపుల్వామా ఉగ్రదాడి తర్వాత సీసీపీఏ సమావేశం జరగడం ఇదే తొలిసారి. వీటిని పరిశీలిస్తే పాక్పై ఇప్పటికే దౌత్యపరంగా చర్యలు తీసుకున్న భారత ప్రభుత్వం ఉగ్రవాదులతోపాటు దాయాది దేశానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్టు అర్థమవుతున్నది.

## దేశానికి మద్దతుగా రైతులు

బెంగళూరు, మే 2, దాయాది దేశం పాకిస్తాన్ ఇప్పటికే ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం, ఆహార సంక్షోభం వంటి వాటితో ఇబ్బంది పడుతూనే ఉంది. పాక్ వాసులకు తినడానికి తిండి కూడా లభించని స్టేజ్ లో ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా కాశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదులు చేసిన దాడి నేపథ్యంలో పాకిస్తాన్ పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. అంతేకాదు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాకిస్తాన్ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు ఇప్పుడు కర్ణాటక రైతులు తమ వంతు అన్నట్లు పాక్ దేశానికి టమాటా ఎగుమతులు నిలిపివేశారు. మార్కెట్ మొత్తం ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద టమోటా మార్కెట్గా గుర్తింపు పొందింది. అదే కారణంతో కోలార్ జిల్లాలో పండించే నాణ్యమైన టమోటాలు దేశంలోని చాలా రాష్ట్రాలతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తారు. జూన్, జూలై నెలలు టమోటా పంట కోతకు అనువైన నెలలు. ఈ సందర్భంగా ఇక్కడి రైతులు కోలార్ నుంచి పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, దుబాయ్ వంటి వివిధ దేశాలకు టమోటాలను ఎగుమతి చేస్తారు. అయితే ఇటీవల కాశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదులు ఉగ్రవాద దాడి చేసి 27 మందిని చంపారు. దీని కారణంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పాకిస్తాన్పై దౌత్యపరంగా అనేక చర్యలు చేపట్టింది. ఇప్పుడు కోలార్లోని రైతులు తాము పండించిన టమోటాలను పాకిస్తాన్కు ఎగుమతి చేయడం నిలిపి వేశారు. ఇలాంటి చర్యలతో కోలార్ రైతులు పాకిస్తాన్ను కూడాగ్రహ్మంతికి గురిచేశారు.పాకిస్తాన్ పై ప్రతీకారం తీర్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దౌత్యపరమైన చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కోలార్ లోని రైతులు, వ్యాపారులు పాకిస్తాన్ పై మరో సర్జికల్ స్ట్రైక్ ప్రకటించారు. కోలార్ నుంచి పాకిస్తాన్కు టమోటాలు సరఫరా చేయడంపై పూర్తి నిషేధం ప్రకటించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పాకిస్తాన్కు టమోటాలు సరఫరా చేయకూడదని రైతులు నిర్ణయించుకున్నారు.

ప్రతి సంవత్సరం కోలార్ నుంచి 800 నుంచి 900 టన్నుల టమోటాలు పాకిస్తాన్కు సరఫరా అయ్యేవి. అయితే పహల్గామ్ దాడి నేపథ్యంలో వ్యాపారులు ఇకపై పాకిస్తాన్కు ఒక్క టమోటా కూడా పంపకూడదని నిర్ణయించుకున్నారు. ఇక్కడి వ్యాపారులకు పాకిస్తాన్ తో విడదీయరాని సంబంధం ఉంది. వాళ్ళు టమోటాలతో పాటు కూరగాయలను కూడా పంపేవారు. దీని ద్వారా ఇక్కడి రైతులు, వ్యాపారులు పాకిస్తాన్తో కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారు. అయితే ఉగ్రవాదులు మతం అడిగి మరీ మరణ హోమం సృష్టించడంతో రైతులు పాకిస్తాన్కు వ్యతిరేకంగా మారారు.తమకు నష్టాలు కలిగినా పాకిస్తాన్కు టమోటాలు ఎగుమతి చేయడమని రైతులు చెబుతున్నారు. 2013లో పుల్వామా దాడి సమయంలో పాకిస్తాన్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నప్పుడు.. కోలార్ రైతులు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు పాకిస్తాన్ కు కోలార్ నుంచి టమోటాల ఎగుమతిని నిలిపివేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాము కట్టుబడి ఉన్నామని కోలార్ రైతులు కూడా చెబుతున్నారు.పాకిస్తాన్ ఉగ్రవాదులకు సపోర్ట్ చేయడం మానెయ్యాలని.. కేంద్ర ప్రభుత్వం నీరు.. ఇతర వస్తువులపై ఆంక్షలు విధించగా, కోలార్ రైతులు ఒక అడుగు ముందుకు వేసి టమోటాలు, కూరగాయల సరఫరాని నిలిపివేసి పాక్ ప్రజలకు షాక్ ఇచ్చారు. దీని వలన పాకిస్తాన్ ప్రజలు టమోటాలు, కూరగాయల కోసం ఇబ్బంది పడటం అనివార్యం.

## తన మార్క్ అధికారులపై రేవంత్ గురి

హైదరాబాద్, మే 2, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచింది. ఈ తరుణంలో, పాలనలో సమర్థత, స్థిరత్వం సాధించేందుకు తన కార్యాలయం (సీఎంవో)ను పునర్వ్యవస్థీకరిస్తున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్, ప్రభుత్వ యంత్రాంగంలో క్రమంగా మార్పులు చేస్తూ, తనదైన టీమ్ను రూపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో సీఎంవోలో కీలక అధికారుల బదిలీలు, నియామకాలతో పాటు శాఖల పునర్విభజన చేపట్టారు.తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టి ఏఆడదిన్నర గడిచింది. 18 నెలల పాలనలో అధికారులపై ఇప్పటికీ పట్టు సాధించలేదు. అధికారుల నుంచి కూడా పెద్దగా సహకారం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈతరుణంలో సీఎం రేవంత్రెడ్డి సీఎంవోలో సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఏప్రిల్ 27న 18 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎంవో సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన సంగీత సత్యనారాయణను వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్గా, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవోగా నియమించారు. ఆమె గతంలో వైద్యం, స్త్రీ-శిశు సంక్షేమం, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖలను పర్యవేక్షించారు. అలాగే, పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ను సీఎంవోలోకి తీసుకొచ్చి, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల అభివృద్ధి వంటి కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ చర్య రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పెట్టుబడులను వేగవంతం చేయడానికి ఉద్దేశించినది.సీఎం కార్యదర్శిగా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి చంద్రశేఖర్రెడ్డిని రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్గా నియమించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆయన మూడు నెలల్లో రిటైర్ కానున్నారు. ప్రస్తుతం ఆయన అటవీ, వ్యవసాయం, పశుసంవర్ధక, రవాణా, పంచాయతీరాజ్ శాఖలను చూస్తున్నారు. షానవాజ్ ఖాసిమ్ను ఔషధ నియంత్రణ మండలి డైరెక్టర్ జనరల్గా బదిలీ చేశారు. ఆసక్తికరంగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో జేఈవోగా సుదీర్ఘకాలం పనిచేసిన కేఎస్ శ్రీనివాసరాజును ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా నియమించారు. రిటైరైన ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తమ పదవుల్లో కొనసాగుతారు. ఈ అధికారులు సీఎం సన్నిహిత బృందంగా కీలక శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ఈ మార్పులతో సీఎంవో సమర్థవంతమైన పాలనకు బలమైన పునాది వేస్తోందిరేవంత్ రెడ్డి సీఎంవో ప్రక్షాళన ద్వారా పాలనలో సమర్థత, పారదర్శకతను పెంచే దిశగా అడుగులు వేస్తున్నారు. కీలక బదిలీలు, అనుభవజ్ఞుల నియామకాలతో తెలంగాణ పాలన యంత్రాంగం మరింత బలపడనుంది.

# కులగణనపై క్రెడిట్ వార్...

హైదరాబాద్, మే 2, కేంద్ర ప్రభుత్వం తదుపరి జనాభా లెక్కల్లో కులాల గణనను కూడా నమోదు చేస్తామని ప్రకటించిన మరుసటి రోజు, ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వెలుపల ఒక పోస్టర్ వెలసింది. ఈ నిర్ణయం తీసుకునేలా నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసిన ఘనత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకే చెందుతుందని ఆ పోస్టర్ పేర్కొంది. కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ బివి ఏర్పాటు చేసిన ఈ పోస్టర్‌లో రాహుల్ గాంధీ ఫోటో ఉంది. దేశంలో కుల గణన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది సమాజంలోని వెనుకబడిన వర్గాలను అభివృద్ధి చేయడానికి మరింత సానుకూల చర్యలకు మార్గం సుగమం చేస్తుందని ఆయన నొక్కి మరీ చెప్పారు.నిర్ణయం తీసుకునేలా కేంద్రాన్ని ఒత్తిడి చేసింది తమ కుల గణన డిమాండేనని కాంగ్రెస్ చెబుతుండగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాలు కుల గణనను ఎప్పుడూ వ్యతిరేకించాయని, ఆ పార్టీ ఈ అంశాన్ని రాజకీయ సాధనంగా మాత్రమే ఉపయోగించిందని బీజేపీ పేర్కొంటుంది.ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ.. "మోదీ జీ కుల గణన చేయవలసి ఉంటుందని మేము చేప్పాము. మేము దానిని చేయిస్తాము. ఇది మా దృష్టి ప్రభుత్వం పారదర్శకమైన కుల గణనను చేస్తుందని నమ్ముతున్నాము. దేశంలోని సంస్థలు, అధికార నిర్మాణంలో ఏ వర్గాలకు ఎంత భాగస్వామ్యం ఉందో అందరికీ తెలుసు" అని అన్నారుదీని కోసం ఒత్తిడి చేస్తూనే ఉన్న వ్యక్తులు, సంస్థలను రాహుల్ గాంధీ అభినందించారు. వారి గురించి గర్వపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రతిఘటిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది తప్పుడు క్రెడిట్‌ను పొందుతున్నారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ కుల ఆధారిత రిజర్వేషన్‌కు తీవ్ర వ్యతిరేకి అని దేశప్రజలు తెలుసుకోవాలన్నారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఈ అంశాన్ని వెనక్కి నెట్టిందని ఆయన తెలిపారు.కుల గణన అంశం చాలా కాలంగా రాజకీయ చర్చనీయాంశంగా ఉంది. మొత్తానికి కుల గణన విషయంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ పోరాటం తీవ్రంగా ఉంది. రాహుల్ గాంధీ దీనిని తమ విజయంగా చెప్పుకుంటున్నారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది. నెహ్రూ, ఇందిరా గాంధీల కాలంలో దీనిని వ్యతిరేకించినట్లు బీజేపీ చెబుతోంది. మండల్ కమిషన్ నివేదికను అమలు చేసినప్పుడు బీజేపీ మద్దతు ఇచ్చిందని ధర్మేంద్ర ప్రధాన్ గుర్తు చేశారు. బీజేపీ మాత్రం కాంగ్రెస్ దీనిని రాజకీయ సాధనంగా వాడుకుంటోందని ఆరోపిస్తోంది. ఈ అంశంపై ప్రజల స్పందన కూడా భిన్నంగా ఉంది. కొందరు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు బీజేపీ వాదనను సమర్థిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ అంశం ప్రధాన ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది.

# తెలంగాణ జైళ్లలో ఇద్దరు పాకిస్తానీలు

హైదరాబాద్, మే 2 జైలు శిక్షలు పూర్తి చేసుకున్న ఇద్దరు పాకిస్తానీ జాతీయులు తెలంగాణ జైళ్లలో అనేక సంవత్సరాలుగా నిర్బంధంలో ఉన్నారు. పాకిస్తాన్ వారిని పౌరులుగా అంగీకరించడం లేదు. హైదరాబాద్‌లో గూఢచర్యం కేసులో నిర్దోషిగా విడుదలైన షేర్ అలీ కేశ్వానీ ఇప్పటికీ జైల్లోనే ?న్నారు. 2015 నుండి చెర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నారు. ఆయన పాకిస్తాన్ పౌరుడు.. వెళ్తే నేరుగా పాకిస్తాన్ వెళ్లిపోవాలి. ఇండియాలోకి అనుమతించరు. అయితే పాకిస్తాన్ మాత్రం ఆయన తమ పౌరుడు కాదని రానిచ్చేందుకు అంగీకరించడంలేదు. ఉత్తరప్రదేశ్‌లో మరో కేసులో దోషిగా తేలిన మరో పాకిస్తానీ 2014లో శిక్షను పూర్తి చేసుకున్నారు.పోలీసులు అతన్ని ఆగ్రా జైలు నుండి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. శిక్షను పూర్తి చేసిన 50 ఏళ్ల వయసున్న మరో పాకిస్తానీ జాతీయుడు మొహమ్మద్ నజీర్ 2018 నుండి చంచల్‌గూడ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడు. నేపాల్ ద్వారా భారతదేశంలోకి ప్రవేశించిన నజీర్‌ను డిసెంబర్ 2013లో అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. స్థానిక కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది.డిసెంబర్ 2018లో ఆయన తన శిక్షను పూర్తి చేసుకున్నారు.ఇద్దరు పాకిస్తానీ జాతీయులను బహిష్కరించడానికి వీలుగా, తెలంగాణ జైలు అధికారులు పాకిస్తాన్ రాయబార కార్యాలయం ద్వారా కాన్సులర్ యాక్సెస్ ఏర్పాటు చేశారు. కానీ వారిని తమ పౌరులుగా గుర్తించేందుకు పాకిస్తాన్ అధికారులు నిరాకరించారు. శిక్షలు ముగిసిన తరవాత కాన్సులర్ యాక్సెస్ కోసం తీహార్ జైలు (ఢిల్లీ)కి పంపారు, కానీ పాకిస్తాన్ వారిని తమ పౌరులుగా అంగీకరించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం, వారిని బహిష్కరించే వరకు వారు నిర్బంధంలో ఉంచామని తెలంగాణ జైళ్ల శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నిబంధనల ప్రకారం, ఒక విదేశీ పౌరుడి శిక్ష పూర్తయిన తర్వాత,వారిని సంబంధిత రాయబార కార్యాలయానికి అప్పగించిన తర్వాత వారి స్వదేశానికి పంపించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరు పాకిస్థానీ ఖైదీలతో సమస్య సంవత్సరాలుగా కొనసాగుతోంది. పాకిస్తాన్ వారిని తమ వారిగా గా అంగీకరించడం లేదు, కాబట్టి వారు రాష్ట్ర జైళ్లలోనే నిర్బంధంలో ఉన్నారు. తెలంగాణలో నిర్బంధ కేంద్రాలు లేనందున, వారిని బహిష్కరించే వరకు జైలులోనే ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత కేంద్రం ఆదేశాల మేరకు స్వల్పకాలిక వీసాలపై హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాకిస్తానీ పౌరులు భారతదేశం విడిచి వెళ్లారు. తెలంగాణలో 200 మందికి పైగా పాకిస్తానీ జాతీయులు ఉన్నారని,వారిలో ఎక్కువ మంది హైదరాబాద్‌లో ఉన్నారని, 190 మంది దీర్ఘకాలిక భారతీయ వీసాలపై ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏప్రిల్ 25న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి గడువు దాటి భారతదేశంలో పాకిస్తానీ జాతీయులు ఎవరూ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏప్రిల్ 22న, కాశ్మీర్‌లోని పహల్గామ్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మందిని చంపేశారు.

# అసమర్థతా.. అసంతృప్తా..

## మరో 30 మంది అధికారుల బదిలీలు

హైదరాబాద్, మే 2, పరిపాలన విభాగంలో ఐఏఎస్ లు అత్యంత కీలకపాత్ర పోషిస్తారు. విధానాల రూపకల్పన, వాటిని అమలుచేయడంలో ఐఏఎస్‌లు ఎంతో ముఖ్యం. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పరిపాలనలో అనేక మార్పులు
చోటుచేసుకుంటున్నాయి. కీలకమార్పులకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.ఇటీవల 20 ఐఏఎస్ అధికారులను ఒకేసారి బదిలీచేయడం ఇందులో భాగమేనని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర కావొ స్తున్న సందర్భంగా పరిపాలన విభాగంలో ప్రక్షాళనకు పూనుకున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు.దీనికితోడు త్వరలో నే మరో 30మంది ఐఏఎస్ అధికారులను కూడా బదిలీ చేస్తారని సమాచారం. ఇందులో భాగంగా రాష్ట్రంలోని సగం జిల్లాల కలెక్టర్లకు స్థానచలనం కల్పించే అవకాశం ఉన్నట్టు అధికారవర్గాల నుంచి వస్తున్న సమాచారం. సమర్థత ఆధారంగానే ఐఏఎస్ పోస్టుంగులను ఇవ్వనున్నట్టు ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ స్థాయి నుంచి జూనియర్ ఐఏఎస్ వరకు బదిలీలకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడపాదడపా ఐఏఎస్‌ల బదిలీలు చేసినప్పటికీ ఇంత భారీస్థాయిలో బదిలీ చేయడం గమనార్హం.ఇటీవల 20మంది ఐఏఎస్‌లను బదిలీ చేయడంతోపాటు మరో 30 మంది ఐఏఎస్‌లను కూడా అదే క్రమంలో బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నది. వాస్తవానికి గత ప్రభుత్వంలో పనిచేసిన చాలా మంది అధికారులు ఆ స్థానంలోనే కొనసాగతున్నారు. ఈ నేపథ్యంలో ఆయాశాఖల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులను మార్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది.ఈక్రమంలోనే పరిపాలన విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైంది. అయితే అధికారుల బదిలీ అంటే చాలా అనుమానాలు రేకెత్తుతాయి. ఆయా శాఖల్లో పనితీరులో అసమర్థత,అవినీతి, అక్రమాల ఆరోపణలు వంటి అనేక అంశాలు చర్చకు వస్తాయి. ఈ నేపథ్యంలో కొందరు అధికారులకు ప్రమోషన్ లభిస్తే, మరికొందరికీ ప్రాధాన్యం లేని శాఖల కేటాయింపు వంటి డిమోషన్ ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయినప్పటికీ పరిపాలనలో ఉన్నతాధికారులు ప్రభుత్వానికి సహకరించడం లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఉన్న తాధికారుల పనితీరుపై పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి సైతం అసంతృప్తి వ్యక్తం చేయడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. దీంతోపాటు ప్రభుత్వంలో కొనసాగుతూ రహస్యాలు బయటకు పంపుతున్నారని పలువు రు ఐఏఎస్‌లపై అనుమానాలు ఉన్నట్టు సమాచారం.
కాంగ్రెస్ ప్రభుత్వం ఐఏఎస్‌లకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ కొందరు మాత్రం గత పాలకులకు సహకరిస్తున్నా రని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఐఏఎస్‌లను బదిలీ చేసి పరిపాలన వ్యవస్థను గాడిన పెట్టాలని సీఎం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే మరోసారి భారీగా ఐఏఎస్‌ల బదిలీ ఉం టుందని సమాచారం.దీని కోసం విషయ పరిజ్ఞానం, కొత్త కొత్త ఆలోచనలతో ప్రజల దగ్గరకు వెళ్లే సమర్థత ఉన్నఅధికారులను గుర్తించి మంచి స్థానం కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఏసీ రూములు వదిలి గ్రామాల్లో పర్యటించి ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాలను వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు వేదికలపై నుంచి అధికారులకు సూచించారు. అందులో భాగంగా విడతల వారీగా ఐఏఎస్‌లతోపాటు ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను కూడా బదిలీ చేసేందుకు కసరత్తు చేస్తోంది.

# రాజకీయాల్లో కొత్త గీత

హైదరాబాద్, మే 2, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపాయి. రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసురుతూ, కాంగ్రెస్ దీర్ఘకాల పాలనకు బలమైన సంకేతంగా కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఈ ధీమాకు మూలమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. కేసీఆర్ రాజకీయంగా ఒంటరిగా మారి, ఫార్మ్ హౌస్‌కే పరిమితమవుతారని,ఆయన రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుందని ఘాటుగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిని రేకెత్తించగా, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఇటీవలి ఎన్నికల్లో ఎదురైన ఓటములు, పార్టీలో అంతర్గత సమస్యలు రేవంత్ వ్యాఖ్యలకు బలం చేకూర్చాయని విశ్లేషకులు చెబుతున్నారు.ఉప శీర్షిక 3: తెలంగాణ రాజకీయాల్లో కొత్త గీత రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్నాయా? కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తోంది. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు పథకం, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యల ద్వారా ప్రతిపక్షాలను రెచ్చగొట్టి, తమ పార్టీ బలాన్ని చాటాలని చూస్తున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణలో 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి, దశాబ్దాల తర్వాత అధికారంలోకి వచ్చింది. ఈ విజయం రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఊపిరిపోసిందిప్రతిపక్షాల స్పందన:
బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ ఇంకా రాజకీయంగా బలంగా ఉన్నారని, రేవంత్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత దాడిగా ఉన్నాయని విమర్శించారు.సామాన్య ప్రజలు ఈ
వ్యాఖ్యలను రాజకీయ డ్రామాగా భావిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ పాలనపై సానుకూల దృక్పథం ఉన్న వారు రేవంత్ ధీమాను సమర్థిస్తున్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం రాజకీయ ఆరోపణలుగానే కాక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దీర్ఘకాల లక్ష్యాలను సూచిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతాయా లేక రాజకీయ శత్రుత్వాన్ని మరింత పెంచుతాయా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# ఎల్ ఆర్ ఎస్ మరో రోజు గడువు

హైదరాబాద్, మే 2,తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ గడువును పెంచింది. ఈ ఎల్‌ఆర్ఎస్‌లో భాగంగా భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. అదే టైంలో సాంకేతికంగా కూడా ఫీజులు
చెల్లించడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నార. అందుకే ప్రజల నుంచి వస్తున్న స్పందనతోపాటు క్లియర్ చేయాల్సిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్లు క్రమబద్ధీకరించేందుకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసుకునే ఫెసిలిటీ కల్పించింది. ఈ గడువు ఏప్రిల్ 30తో ముగిసింది. దీన్ని మరో మూడు రోజులు అంటే మే 3 వరకు పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు రాత్రి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు. అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు 2020లో ల్యాండ్ రెగ్యులలరైజేషన్ స్కీమ్‌ను తీసుకొచ్చారు. కొంత ఫైన్‌తో అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఆమోదిస్తుంది. అలాంటి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అంగీకరిస్తుంది.అందుకే ఈ స్కీమ్ కింద భారీ సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారు. 2025 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం ఎల్‌ఆర్ఎస్ కింద ఫీజులు చెల్లించే వారికి 25 శాతం రాయితీ ప్రకటించింది. ఈ రాయితీ మార్చి 31 నాటికి చెల్లించే వారికి మాత్రమే వర్తిస్తుందని మొదట పేర్కొంది. అయితే చాలా మంది దరఖాస్తుదారులు సాంకేతిక సమస్యలు, వెబ్‌సైట్‌లో లోపాలు, ఇతర అడ్డంకుల వల్ల చెల్లింపులు చేయలేకపోయారు. వారి అభ్యర్థన మేరకు గడువును ఏప్రిల్ 30 వరకు పెంచారు. అయినా ఇంకా చాలా మంది దరఖాస్తు చేసుకోలేదు. దీంతో మరో మూడు రోజులు ఆఖరి ఛాన్స్ ఇస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ పథకం కింద దరఖాస్తుదారులు రెగ్యులరైజేషన్ ఫీజుతోపాటు ప్రో-రాటా ఓపెన్ స్పేస్ ఛార్జీలను కూడా చెల్లించవచ్చు. ఈ రెండింటిపై 25 శాతం రాయితీ వస్తుంది. మే 3 లోపు చెల్లించే వాళ్లకే ఈ రాయితీ వర్తిస్తుంది. తర్వాత చెల్లిస్తే కచ్చితంగా వంద శాతం ఫీజు కట్టించుకుంటారు. ఈ స్కీమ్ నుంచి భారీగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఆశించింది. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో భారీ సంఖ్యలో క్రమబద్ధీకరణకు వస్తారని ఆలోచించింది.మార్చి చివరి నాటికి రెండు లక్షల మంది దరఖాస్తుదారులు ఫీజులు చెల్లించారు. ఏప్రిల్ 30 నాటికి మరో లక్షన్నర దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అనుకుంటున్నారు. ఈ మూడు రోజుల గడువు పెంపుతో మరిన్ని దరఖాస్తులు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తుదారులకు మూడు రోజుల గడువులో చెల్లింపులు పూర్తి చేయాలని సూచించింది. ఎల్‌ఆర్ఎస్ పోర్టల్ ష్ట్రబిబిజూబ://శ్రీతీబ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని/ ద్వారా అప్లై చేసుకోవచ్చు. మీ అప్లికేషన్ స్టేటస్ కూడా తెలుసుకోవచ్చు. సమస్యలు ఎదురైతే హెచ్ఎండీ ఫోన్ నెంబర్ 18005998838కి ఫోన్ చేసి సాయం పొందవచ్చు. మేడే సెలవు అయినప్పటికీ ఈ పోర్టల్ పని చేస్తుందని అధికారులు చెబుతున్నారు.

## మాయం కానున్న మూసీ మురుగు

హైదరాబాద్, మే 2, మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి
చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్‌డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. మూసీ నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంక్ లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి.. లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది.గతంలో జంట జలాశయాల నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది. అయితే.. ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ కూడా సిద్ధమైంది. ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది.ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉండగా.. సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్టీపీలను నిర్మించి, ట్రంక్ లైన్లకు అనుసంధానం చేయడం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీకరణపై ఎంఆర్‌డీసీఎల్ దృష్టి సారించింది. పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నిధుల కోసం దరఖాస్తు చేశారు. త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేనింతే...క్లారిటీ ఇస్తున్న మీనాక్షి



హైదరాబాద్, మే 2, రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ నేతలకు మింగుడుపడటం లేదు. ఆమె భిన్నమైన నేత. గతంలో మాదిరిగా ఇన్ ఛార్జులుగా వ్యవహరించిన వారి తరహా కాదు. మీనాక్షి నటరాజన్ రూటే సపరేటు. పార్టీని బలోపేతం చేయడమే మీనాక్షి ముందున్న లక్ష్యం. అందుకోసం ఆమె ఏ నిర్ణయమైనా తీసుకుంటారు. మొహమాటాలు లేవు. తనకు అప్పగించిన బాధ్యతను పకడ్బందీగా పూర్తి చేయడమే ఆమె కర్తవ్యం. ఒక రకంగా చెప్పాలంటే మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ నేతలకు కొరకరాని కొయ్యగా తయారయ్యారన్నది వాస్తవం. ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి నేతల వరకూ మీనాక్షి నటరాజన్ ఒకే విధానం అవలంబిస్తూ పార్టీలో హాట్ టాపిక్ గా మారారు... మీనాక్షి నటరాజన్ ఇటీవల హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదంలో సచివాలయంలో మంత్రులతో సమావేశం జరిపిన ఘటన వివాదం అయినప్పటికీ ఆమెకు అధినాయకత్వం అప్పగించిన బాధ్యతను పూర్తి చేశారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజల్లో కూడా వ్యతిరేకత వస్తుందని టెన్ జన్ పథ్ కు నేరుగా నివేదిక అందించారని తెలిసింది. అందుకే మీనాక్షి నటరాజన్ ఎవరికీ భయపడరు. వెరవరు. ఆమెకు అందరూ భయపడాల్సిందే. అలాగని చేతులు కట్టుకుని గులాం గిరీ చేయాల్సిన పనిలేదు. మీనాక్షి ముందు మోకరిల్లాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. ఆమె కు వాస్తవ పరిస్థితులు చెబితే చాలు. వెంటనే వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో కొందరు మాత్రం హ్యాపీగానే ఉన్నారు. ఇటీవల మీనాక్షి నటరాజన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో క్రమశిక్షణ అవసరం అని గుర్తించిన ఆమె ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా గాంధీభవన్ లో జరిగిన సమావేశానికి నియోజకవర్గాల పరిశీలకుల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వారిపై అప్పటికప్పుడు వేటు వేశారు.వారిని పరిశీలకుల పదవి నుంచి తొలగించారు. ఎమ్మెల్యేలు అని కూడా చూడలేదు. గీత దాటితే వేటు తప్పదంటూ స్ట్రాంగైన హెచ్చరికను పంపగలిగారు. ఈ సమావేశానికి హాజరుకాని అందరు పరిశీలకులను తొలగించి తాను ఇంతే అన్నట్లు మీనాక్షి నటరాజన్ హస్తం పార్టీనేతలకు ఝలక్ ఇచ్చారు.అయితే 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యత ఇవ్వాలని కూడా నిర్ణయించిన మీనాక్షి నటరాజన్ కమిటీలో వారికే చోటు కల్పించాలని భావిస్తున్నారు. మొత్తం మీద మీనాక్షి నాటరాజన్ దెబ్బకు కాంగ్రెస్ నేతలు కంగు తింటున్నారు.

# ఇంద్రకీలాద్రి లో వైభవంగా ఆదిశంకరాచార్య జయంతి

విజయవాడజగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పూజలు, అభిషేకములు ఘనంగా జరిగాయి.ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాదశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు పూజా కార్యక్రమాలు మంత్రపూర్వకంగా నిర్వహించారు.

# పిల్లలమర్రికి... అందాల భామలు

మహబూబ్ నగర్, మే 2, హైదరాబాద్ మే 7 నుండి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. 120 దేశాల నుండి 140 మంది పోటీదారులు హాజరుకానున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటేలా పర్యాటక ప్రాంతాల
సందర్శన, విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్‌నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు.హైదరాబాద్ నగరం త్వరలో అంతర్జాతీయ అందాల పోటీలకు వేదిక కానుంది. 72వ మిస్ వరల్డ్ పోటీలు మే 7వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దాదాపు 120 దేశాల నుండి 140 మందికి పైగా పోటీదారులు.. ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈసారి పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.విదేశీ అతిథులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్‌నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు.దీంతో సందర్శించే ప్రాంతాల సంఖ్య 22కు చేరుకుంది. అలాగే.. తొలుత హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించాలని అనుకున్నప్పటికీ.. దాని స్థానంలో చారిత్రాత్మక వేయి స్తంభాల గుడిని చేర్చారు. మిగిలిన 20 పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి మార్పులు లేవని అధికారులు స్పష్టం చేశారు.

విమానాశ్రయంలో దిగినప్పటి నుండి అతిథులకు తెలంగాణ ఆతిథ్యం.. సంస్కృతిని పరిచయం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో తెలుగు సంప్రదాయానికి అనుగుణంగా బొట్టు పెట్టి,మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలకడానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తోంది. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ , పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి స్వయంగా విమానాశ్రయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్ల కోసం శంషాబాద్ పోలీసు అధికారులతో సమావేశమై సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ నెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి అధికారులతో సమావేశమై.. అందాల పోటీల వేదికల వద్ద ఏర్పాట్లు.. విదేశీ అతిథుల బస, వసతి సౌకర్యాలు.. భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. ఏర్పాట్లను సమన్వయం చేసుకునేందుకు ప్రభుత్వం త్వరలో ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనుంది. ఈసారి మిస్ వరల్డ్ పోటీలు కేవలం అందాల ప్రదర్శనకే పరిమితం కాకుండా.. తెలంగాణ గొప్ప సంస్కృతి, కళలు,పర్యాటక రంగాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఒక గొప్ప వేదికగా మారనుంది.

# ఎరక్కపోయి వచ్చామే...

హైదరాబాద్, మే 2, గులాబీ గూటినుంచి కాంగ్రెస్ లోకి వలస వచ్చిన 10 మంది పరిస్థితి ఇప్పుడు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారిందట. వలసొచ్చిన కాంగ్రెస్ పార్టీలో మనస్ఫూర్తిగా ఉండలేకపోతున్నారు. అలాగని తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారన్న చర్చ తెలంగాణ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.మరోవైపు సుప్రీంకోర్టు ఏ క్షణంలో ఎలాంటి తీర్పునిస్తుందో అన్న టెన్షన్ 10 మందిని వెంటాడుతోందట. భవిష్యత్తు బావుంటుందన్న ఆశతో అధికార హస్తంపార్టీలో చేరితే..మొదటికే మోసం వస్తుందా అన్నమానాలు వారిని వెంటాడుతున్నాయట. బీఆర్ఎస్ పార్టీలో కారుగుర్తుపై గెలిచి..ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యేలంతా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారట.కాంగ్రెస్ లో చేరిన వెంటనే తాము కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉంటూ ఇక అన్ని వ్యవహారాలు చక్కబెట్టుకోవచ్చని అంతా భావించారు. కానీ ఇక్కడే వ్యవహారం బెడిసికొట్టింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఆ పది మంది ఎమ్మెల్యేలను అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దగా గుర్తించడంలేదట.ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి,పార్టీలోని ముఖ్య నేతలు, మంత్రులెవరూ తమను పెద్దగా పట్టించుకోవడంలేదని..పార్టీలోకి వస్తే ఇది చేస్తాం?అది చేస్తామంటూ ఇచ్చిన హామీలపై కనీసం మాటకూడా మాట్లాడడంలేదని 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ, ప్రభుత్వ తీరుపై గుర్రుగా ఉన్నారట. దీంతో తాము పార్టీ మారి తప్పు చేశామా అనే సందిగ్ధంలో పడ్డారట ఆ 10 మంది ఎమ్మెల్యేలు.అయితే కొంత మంది ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి వెళ్తే ఎలా ఉంటుందని ఆలోచన కూడా చేసినట్లు తెలుస్తోంది. గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, దానం నాగేందర్ వంటి వలస ఎమ్మెల్యేలు మళ్ళీ బీఆర్ఎస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నం కూడా చేశారన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పించినా..ఆ పది మంది ఎమ్మెల్యేలను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి పార్టీలోకి తీసుకోవద్దని గులాబీ బాస్ కేసీఆర్ స్ట్రాంగ్ నిర్ణయం తీసుకున్నారట.పార్టీలోకి వచ్చేందుకు ట్రై చేసిన ఆ ఎమ్మెల్యేలకు నో ఛాన్స్ అని వారి మొహం మీదే చెప్పేశారట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దీంతో ఏం చేయాలో పాలుపోక..బిక్కమోహంతో కాంగ్రెస్ పార్టీలో కొట్టుమిట్టాడుతున్నారట పార్టీ మారిన ఆ 10 మంది ఎమ్మెల్యేలు. తమ రాజకీయ భవిష్యత్ ఏంటంటూ దిగాలుగా ఉన్నారని పార్టీవర్గాల్లో చర్చ నడుస్తోంది.ఇదిలా ఉంటే మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కేటీఆర్, పాడికౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయడంతో..ఏ క్షణంలో కోర్టు ఎటువంటి తీర్పునిస్తుందో అని తెగ టెన్షన్ పడుతున్నారట వారంతా. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారని స్పీకర్ పై ఇప్పటికే తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు..స్పీకర్ తో పాటు ఆ పదిమంది ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు ఇచ్చి విచారణ కూడా జరిపింది.దీంతో కోర్టు తీర్పుపై ఆ 10మంది ఎమ్మెల్యేల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే తమపై ఖచ్చితంగా వేటు పడడం ఖాయమంటూ కొంతమంది ఎమ్మెల్యేలు అనుమానం వ్యక్తం చేస్తున్నారట. ఒకవైపు కాంగ్రెస్ లో ఉండలేక, మరోవైపు తిరిగి గులాబీ గూటికి వెళ్లలేక ఆ పది మంది ఎమ్మెల్యేలు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది.మొత్తానికి కారుగుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఆ 10 మంది ఎమ్మెల్యేల పరిస్థితి కక్కలేక, మింగలేక అన్నట్లుగా ఉందట. వెళ్లే దారులన్నీ మూసుకుపోవడంతో?ఎలా ముందుకు వెళ్లాలో?ఏం చేయాలో తెలియక తికమక పడుతున్నారట.

సుప్రీంకోర్టు తీర్పు తర్వాతే వీరి పరిస్థితిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటూ తెలంగాణ రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. పార్టీమారిన ఎమ్మెల్యేలపై ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు పడితే మాత్రం ఉప ఎన్నికలు రావడం ఖాయం.అయితే బై ఎలక్షన్లో గెలిస్తే సరి..ఒకవేళ ఓడిపోతే భవిష్యత్ ఏంటన్న ఆందోళన పార్టీ మారిన ఆ 10 ఎమ్మెల్యేలను వెంటాడుతోందట. ఎందుకంటే

సుప్రీం తీర్పు నేపథ్యంలో బై ఎలక్షన్స్ వస్తే?ఆ 10 నియోజకవర్గాల్లో గెలుపు గుర్రాలను దించాలని ఇప్పటికే గులాబీ బాస్ కేసీఆర్ ప్రయత్నాలను మొదలుపెట్టినట్లు టాక్ విన్పిస్తోంది. ఆ దిశగా ఇప్పటికే కాంగ్రెస్ లో అసంతృప్తితో కొట్టుమిట్టలాడుతున్న నేతలకు గాలం వేస్తున్నట్లు సమాచారం. ఐతే ఇవన్నీ లెక్కలు తేలాలంటే సుప్రీంకోర్టు తీర్పునిచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.

## తెలంగాణ, ఏపీల మధ్య నీటి పంపకాల అంతిమ పోరు – కేంద్రం తేల్చేనా?

నల్గోండ కృష్ణా జలాలు... రెండు తెలుగు రాష్ట్రాల గుండె చప్పుడు.కానీ ఇప్పుడు ఈ జలాలే ఒక భీకరమైన పోరాటానికి వేదికగా మారాయి. దశాబ్దాల తరబడి సాగుతున్న జల వివాదం ఇప్పుడు అంతిమ దశకు చేరుకుంది. కృష్ణా బేసిన్లో నీటి పంపిణీపై ఇప్పటివరకు రెండు ట్రిబ్యునళ్లు వేర్వేరు తీర్పులు వెలువరించాయి. ఈ నెల 7న కేంద్ర జలశక్తి వనరుల శాఖ ఇరు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర లతో కీలక సమావేశం నిర్వహించనుంది. కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు గెజిట్ ప్రచురణ విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించనుంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కృష్ణాలో 2,578 టీఎంసీల నీటి లభ్యత ఉందని తేల్చింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు 1,005 టీఎంసీలు, కర్ణాటకకు 907 టీఎంసీలు మరియు మహారాష్ట్రకు 666 టీఎంసీలను కేటాయించింది. అయితే, ఈ కేటాయింపులు 65 శాతం నీటి లభ్యత ఆధారంగా జరిగాయని, ఇది దిగువనున్న ఆంధ్రప్రదేశ్కు నష్టం కలిగిస్తుందని ఉమ్మడి ఏపీ తీవ్రంగా వ్యతిరేకించింది.
రాష్ట్ర విభజన తర్వాత, కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి కేటాయించిన 1,005 టీఎంసీల వాటాను ఏపీ మరియు తెలంగాణ మధ్య పంపిణీ చేయాల్సి వచ్చింది. దీనిపై ఇరు రాష్ట్రాలు తీవ్రంగా వాదిస్తున్నాయి. తెలంగాణ కృష్ణా బేసిన్లో తమకున్న అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఎక్కువ నీటిని డిమాండ్ చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం తమకున్న సాగునీటి అవసరాలను తగ్గించుకోలేమని వాదిస్తోంది.

ఇరు రాష్ట్రాల మంత్రులతో కేంద్ర మంత్రి పాటిల్ భేటీ

నెల 7న న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశం యొక్క ప్రధాన అజెండా కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పును అమల్లోకి తెచ్చేందుకు గెజిట్ ప్రచురణపై ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించడం. ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరితే, దశాబ్దాల నాటి జల వివాదానికి ఒక పరిష్కారం లభించే అవకాశం ఉంది.

కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు అమల్లోకి వస్తే, ముఖ్యంగా కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును పెంచడానికి మరియు మహారాష్ట్రలోని కోయిన ప్రాజెక్టుకు అదనపు నీటిని కేటాయించడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనిని ఉమ్మడి ఏపీ మొదటి నుండి వ్యతిరేకిస్తూ వస్తోంది. ఇప్పుడు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ఎలాంటి వైఖరిని వ్యక్తం చేస్తాయో చూడాలి.

కృష్ణా జలాల కోసం జరుగుతున్న ఈ అంతిమ పోరులో ఎవరు గెలుస్తారు? కేంద్ర ప్రభుత్వం ఎవరి వాదనకు మద్దతు తెలుపుతుంది? ఈ నెల 7న జరగబోయే సమావేశం రెండు తెలుగు రాష్ట్రాల జల భవితవ్యాన్ని నిర్దేశించనుంది.ఈ కీలక పరిణామాలపై ఆయా రాష్ట్రాలు ప్రత్యేక దృష్టి సారించాయి..ఈ నెల 7న ఢిల్లీ లో జరగబోయే జల శక్తి శాఖ సమావేశం జల వివాదాన్ని ఏ మలుపు తిప్పనుందో వేచి చూడాల్సిందే!!

## సహకార బ్యాంక్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి కేంద్రంలో పోచంపల్లి సహకార బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభించిన వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. అనంతరం పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమపై చేనేత సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చేనేత ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ తదితరులు పాల్గోన్నారు.

# మండలి ఛైర్మన్ ను కలిసిన సీఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ రావు శుక్రవారం నాడు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ను జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహా చార్యులు, పాల్గొన్నారు .

## ఇంద్రకీలాద్రి లో వైభవంగా ఆదిశంకరాచార్య జయంతి

విజయవాడ జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి సందర్బంగా శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పూజలు, అభిషేకములు ఘనంగా జరిగాయి.ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాదశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు పూజా కార్యక్రమాలు మంత్రపూర్వకంగా నిర్వహించారు.

# ఛలో అమరావతి

నరసాపురం ప్రధాని మోదీ సహకారంతో రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని రాష్ట్ర రాజధానిగా అన్ని హంగులతో నిర్మిస్తామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం , మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుంచి బయలుదేరిన మోడీ బహిరంగ సభకు అమరావతి వెళు తున్న వాహనాలకు ఆయన జెండా ఊపారు. అనంతరం నాయకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్ళిందన్నారు. జగన్ హయాంలో అమరావతిలో కనీసం ఒక పని కూడా చేపట్టలేదన్నారు. నియోజవర్గం నుంచి ప్రజలు వేల సంఖ్య లో స్వచ్ఛందంగా తరలి వెళ్లారన్నారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు కొల్లాటి గోపి, నరసాపురం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ , జనసేన నాయకులు బందెల రవీంద్ర , నాని జనసేన ,టిడిపి నాయకులు ,బిజెపి నాయకులు పాల్గొన్నారు ప్రధాని మోదీ సహకారంతో రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని రాష్ట్ర రాజధానిగా అన్ని హంగులతో నిర్మిస్తామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం , మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుంచి బయలుదేరిన మోడీ బహిరంగ సభకు అమరావతి వెళుతున్న వాహనాలకు ఆయన జెండా ఊపారు. అనంతరం నాయకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్ళిందన్నారు. జగన్ హయాంలో అమరావతిలో కనీసం ఒక పని కూడా చేపట్టలేదన్నారు. నియోజవర్గం నుంచి ప్రజలు వేల సంఖ్య లో స్వచ్ఛందంగా తరలి వెళ్లారన్నారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు కొల్లాటి గోపి, నరసాపురం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ , జనసేన నాయకులు బందెల రవీంద్ర , నాని జనసేన ,టిడిపి నాయకులు ,బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాడాలి

హైదరాబాద్, మే 2 కృష్ణా నదీజలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా కోసం పోరాడాలని, సమీక్ష కాదు .. సాగదీత కోసమే పాలమూరులో నీటిపారుదల శాఖా మంత్రి పర్యటిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు త్వరగా పూర్తి చేయాలని మేం 90 శాతం పనులు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం తట్టెటు మన్ను కూడా ఎత్తలేదన్నారు. క్రిష్ణా నదిలో తెలంగాణ నదీజలాలకు సంబంధించి న్యాయమైన వాటాకు పట్టుబట్టాలని, ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి 90 శాతం పైగా పనులు పూర్తయినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకుని .. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలి. కానీ రెండేండ్ల గడువు పెట్టడం అభ్యంతరకరం. ఏడాదిన్నరగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో తట్టెడు మన్ను ఎత్తని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి దేనికి నిదర్శనం. పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి పనులను చేపట్టకపోవడం మాతృద్రోహం కాదా ? ఉద్దండపూర్ లో కొద్దిగా మినహా మిగిలిన నాలుగు పంప్ హౌస్ లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్ లు , టన్నెళ్లు, సర్జ్ పూల్స్ బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేశాం.నార్లాపూర్ లో వెట్ రన్ పూర్తి చేశాం .. మిగిలినవి డ్రై రన్ కూడా పూర్తి చేశాం. ప్యాకేజీ 3 లో 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలిపోయింది .. దాని కాంట్రాక్టు ఆన్ లైన్ లో ఆంధ్రా ప్రాంతానికి చెందిన టీడీపీ ప్రముఖ నాయకుడు ఉన్నాడు .. ఆయన కుమారుడు అక్కడ ఎమ్మెల్యే. దానిని చేయకపోవడానికి అక్కడి ప్రముఖుల ఒత్తిడి ఏమైనా ఉందేమో మాకు తెలియదు. ప్రాజెక్టు కోసం 27 వేల ఎకరాలకు గాను 100 ఎకరాలు మినహా మిగిలిన భూసేకరణ చేశాం. కేవలం పాలమూరు ఫలితాలు త్వరగా అందకూడదనే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ మీద సమగ్ర సమీక్ష చేయకుండా ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతున్నారు. 12.30 లక్షల ఎకరాలకు ఈ పథకం కింద సాగునీరు నల్లగొండ, పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు అందుతుంది. నల్లగొండకు డిండి లిఫ్ట్ ద్వారా దీని నుండి సాగునీరు అందుతుంది. ఏదుల నుండి నీళ్లివ్వడం ఖర్చుతో కూడుకున్నది అని కేసీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లాం .. దానికి బదులు తక్కువ ఖర్చుతో వట్టెం రిజర్వాయర్ నుండి అఫ్ టెక్ ద్వారా గ్రావిటీ కింద నీళ్లు తీసుకెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచించాం. దీనికి రూ.80 నుండి రూ.100 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదుల నుండే నీళ్లు తీసుకెళ్లాలని రూ.1800 కోట్ల ఖర్చుకు సిద్ధం అవుతుంది. దీనిలో రూ.1300 కోట్లు టెండర్లు కూడా పూర్తి చేశారు. రూ.80 కోట్లతో అయ్యే పనులను రూ.1800 కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారు. నిపుణుల కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పాలమూరు పనులు పక్కన పెట్టి డిండి పనులను ఎందుకు హడావిడిగా చేపడుతున్నారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే దానిని నీటి పారుదల శాఖా మంత్రి ఎందుకు సమీక్షించడం లేదు ? పాలమూరు రంగారెడ్డిలో నారాయణ పేట, కొడంగల్ కు గ్రావిటీతో సాగునీళ్లు ఇచ్చే టెండర్లు రద్దు చేసి కొడంగల్ ఎత్తిపోతల ఎందుకు చేపట్టారు. నదీజలాల పునంపంపిణీపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను ఈ నెల 7న ఫైనల్ చేసేందుకు కేంద్రం రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ ఉత్తర్వులపై మేము అభ్యంతరం తెలిపాం .. ఈ నీటి వాటాలో తెలంగాణ వాటాను యధాతథంగా తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుంటే తెలంగాణకు గొడ్డలి పెట్టు. దీనిమూలంగా ఆల్మట్టి ఎత్తు పెంచి 160 టీఎంసీలు నిలుపుకునేందుకు అవకాశం ఉంటుంది. దీంతో తెలంగాణకు నీళు రావడం గగనంగా మారుతుంది ఆల్మట్టిలో 10 టీఎంసీల నీళ్లు వదులు కోవడానికి కింది రాష్ట్రాలకు అవకాశం ఇచ్చింది .. అయితే ఆల్మట్టిలో అలా పెట్టుకోవడానికి ప్రాజెక్టు డిజైన్ సరిపోదు. అప్పుడు జూరాల వట్టిపోవడం ఖాయం. ఈ నెల 7న జరిగే సమావేశంలో తెలంగాణ ప్రయోజనాల కోసం పట్టుబట్టాలి. శ్రీశైలం బ్యాక్ వాటర్ లో అట్టడుగు నుండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పక్కన పెట్టి జూరాల నుండి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టారు. కక్ష కట్టి పాలమూరు రంగారెడ్డి మీద కేసులు వేసి అడ్డుకున్నారు. ఈ ప్రాజెక్టు మీద రూ.32 వేల కోట్లు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది పాలమూరు రంగారెడ్డిలో 90 శాతం పనులు పూర్తయ్యాయి అని ఒప్పుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ఫూర్తికి ధన్యవాదాలు. మరి మిగిలిన పనులను వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలని డిమాండ్జ నార్లపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లలో నీళ్లు నింపేందుకు అణువుగా పనులు చేపట్టాలి. సాగునీళ్లు ఇవ్వక, పండిన పంటలు కొనక రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. రైతుభరోసా ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారు. రుణమాఫీ సగం కూడా కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే నే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన బోనస్ ఎంత ? కొన్న ధాన్యం ఎంత ? ఏమీ ఇవ్వకుండానే రూ.లక్ష 70 వేల కోట్ల అప్పులు చేశారు .. ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైంది. మూసీ, హైడ్రాతో రాబడుల్ని ధ్వంసం చేశారు .. కాంగ్రెస్ వైఫల్యాలకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారంటూ' మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.

# వడదెబ్బ నివారణపై పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02 :** వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో వైద్య-ఆరోగ్య శాఖతో పాటు,ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసిన, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.మధ్యాహ్నం సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే తలకు టోపీ ధరించడం,తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు.సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి, తెల్లటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వృద్ధులు,చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఆయా కార్యాలయాలు,వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు,కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం, సాయంత్రం వేళలలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయాలలో పనులు చేసేలా,పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, త్రాగునీటి వసతి,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు,అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని, ప్రజలు అధిక ఉష్ణోగ్రత సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02:** జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో 750 కేటగిరీలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు పి.రాజలింగు అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో థాయిలాండ్లో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్కు ఎంపికైన రాజలింగుకు బ్యాడ్మింటన్ సంఘం తరుపున 20వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్లో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ కందికట్ల మధు కుమార్,ప్రతినిధులు నల్ల వెంకటేశ్వర్ల,నలివెల శంకర్,వెన్నపురెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను దేశంలోనే గర్వించదగిన రాష్ట్రంగా చేసిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి



**ఇల్లందు ప్రతినిధి మే 02 (ప్రజాబలం)** తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇంతవరకు ఏ నాయకుడు తీసుకొనటువంటి చారిత్రాత్మకమైన సంచలమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతం వహిస్తుందని నిరూపించిన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భారత్ జోడో యాత్రలో దేశంలో కులగణన చేపట్టాలని ప్రత్యేక డిమాండ్ చేసిన బావి ప్రధాని రాహుల్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు.

శుక్రవారం నాడు కామేపల్లి మండలం కొత్త లింగాలలోని మాజీ మంత్రివర్యులు రా%శీ% రెడ్డి వెంకటరెడ్డి విగ్రహం వద్ద రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన పాలాభిషేకంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రాజకీయాలు పార్టీలకతీతంగా బీసీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చే 78 సంవత్సరాలు అయినప్పటికీ బీసీలను ఏ కేంద్ర ప్రభుత్వం గానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ గుర్తించలేదని, కేవలం తమ ఓటు బ్యాంకుకు మాత్రమే తమ స్వార్థం కోసం వినియోగించు కున్నారని, కానీ భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన కార్యక్రమంలో దేశంలో బీసీల కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందని, 60 శాతం పైగా ఉన్న బీసీలకు తక్షణమే న్యాయం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేయడంతో ఈరోజు కేంద్ర ప్రభుత్వం వణికిపోయింది. బీసీలను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజులలో పుట్టగతులు ఉండవని అంతేకాకుండా మొదటిసారిగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తెలంగాణ నుంచి అసెంబ్లీ తీర్మానం పార్లమెంటుకు రావడం చర్చ నీయాంశమైనది%అ%మన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీలకు న్యాయం చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొన్నారని మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిసి కుల గణన ప్రకటన ను చిత్తశుద్ధితో అమలు చేయాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, మేకపోతుల మహేష్ దమ్మాలపాటి సత్యం, పాటిబండ్ల ప్రసాదు, దేవండ్ల రామకృష్ణ,బాలు బాబు, రాంబాబు కమటం వెంకటేశ్వర్లు శబరినాథ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు విట్టా శ్రీను నాగయ్య, రమేష్ సులోచన విశ్వనాథం, బొడ్డు లక్ష్మీనారాయణ బాలశౌరి రమణ, మొగిలి శ్రీను, మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతుల నుండి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 332 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 154 కొనుగోలు కేంద్రాల ద్వారా 3 వేల 818 మంది రైతుల వద్ద నుండి 33 వేల 740 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 13 కోట్ల 43 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 155 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 3 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 26 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని,అకాల వర్షాల సమయంలో కేంద్రాలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు.ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ,సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు,నీడ,ఓ. ఆర్.ఎస్.గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని,రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# భూభారతి చట్టంలో రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా[రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సి.సి.ఎల్.ఎ. కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. గౌతమ్,వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియాన జెడ్ చంగు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నీట్ పరీక్షలు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ ఓఆర్ చట్టంపై మొదటి విడతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,రాష్ట్రంలోని 28 జిల్లాలలో జిల్లాకు ఒక మండలంలో ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.భూ భారతి చట్టంలో దరఖాస్తు సక్రమంగా జరిగేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమిలేని అర్హులైన నిరుపేదలు ఉన్నట్లయితే పట్టాలు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతో పాటు భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ పరిధిలో గల పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పోర్టల్లో లబ్దిదారుల ధృవీకరణ ఆధార్ నెంబర్లతో పూర్తి చేయాలని తెలిపారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు రావని లబ్దిదారులకు వివరించి నిర్ణీత ప్రదేశంలో ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల నుండి 12 వేల వరకు ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, మిగతా వాటి ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు తమకు అందిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులను తొలగించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం,ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం, నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలాలలో పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 4వ తేదీన నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రాష్ట్రంలోని 24 జిల్లాలలో 190 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,72 వేల 507 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా పైలట్ మండలముగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని,ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బృందాలను నియమించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని,నిర్ణీత నమూనాలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,గ్రామ సభకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన జాబితాలో అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,1 వేయి 204 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని, నిబంధనల ప్రకారం నీట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ లో రానున్న ఎన్నికల కోసం కార్మికుల సమావేశం




సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి మే 2(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/సదాశివపేట:మే డే సందర్భంగా సదాశివపేట పట్టణంలో గౌడ ఫంక్షన్ హాల్ లో కార్మిక పోరాట సమితి (కెపిఎస్) అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ లో రానున్న ఎన్నికల సందర్భంగా కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలు మరియు ప్రసాద్ హాజరవడం జరిగింది. వారితోపాటు కెపిఎస్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి మల్లేశం మరియు కెపిఎస్ కార్యవర్గ సభ్యులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ గత యూనియన్లు ప్రస్తుత యూనియన్లు కార్మికులకు మోసం చేసిన విధానాన్ని వివరించడం జరిగింది అలాగే యాజమాన్యం కార్మికులపై కక్ష సాధింపు చర్యలను వ్యతిరేకించడం జరిగింది,ఈ ఇబ్బందులన తొలగాలంటే ఎన్నికల్లో కార్మిక మిత్రులందరికీ టైగర్ గుర్తుపై ఓటేసి కెపిఎస్ ను బలపరచాలని కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఇబ్బందులను తొలగించి పూర్తి స్వేచ్ఛగా కార్మికుల ఉద్యోగం చేసుకునే విధంగా ఉద్యోగ భద్రత తో ఉండేటట్టు చూస్తామని కార్మికులకు కోరడం జరిగింది.. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఎల్లవేళలా కెపిఎస్ కు అండగా ఉంటామని కార్మికులకు మంచి జరగాలంటే కెపిఎస్ అధ్యక్ష అభ్యర్థి కొత్త గొల్ల చంద్రశేఖర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరడం జరిగింది..

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 02 : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గతవారం రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించిన మగ్గిడి రాజయ్య కుటుంబానికి కన్నెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన 6000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...కన్నెపల్లి గ్రామంలోని అనారోగ్య కారణంగా మరణించిన కుటుంబానికి కాంగ్రెస్ పక్షాన ఆర్థిక సహాయం అందించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ముత్తె నారాయణ,తోట మోహన్,డిసిసి మెంబర్ చుంచు నగేష్,గ్రామంలో సీనియర్ నాయకులు, ఆకుల తిరుపతి,బేరా రామయ్య,ముత్తె శంకరయ్య,తోట మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలలో సతికి బదులుగా పతి

## అంతా నేనేనంటున్నా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త. చోద్యం చూస్తున్న అధికారులు.




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, (ప్రజాబలం ), శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో జరిగిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ హాజరు కాకుండా ఆమె భర్త హాజరైన విషయం మండలంలో వివాదాస్పదంగా మారింది. గతంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పుడు కూడా చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య రెడ్డి భర్త మహేందర్ రెడ్డి పాల్గొన్నాడు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా భార్య స్థానంలో అతడు ప్రోటోకాల్ కు విరుద్ధంగా భార్య స్థానంలో, భర్త సీట్లో కూర్చుని ఉండడం పట్ల మండల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయింది. మార్కెట్ కమిటీ లో జరిగిన పలు పాలకవర్గ సమావేశాలకు చైర్ పర్సన్ హాజరు కాకపోగా, ఆమె స్థానంలో, భర్తనే పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడడం జరిగింది. దీనిపై మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అసలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎవరు అని..? ఇల్లంతకుంట మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు చైర్ పర్సన్ భర్తపై తక్షణమే చర్యలు తీసుకొని తిరిగి ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని ఇల్లంతకుంట మండల ప్రజలు కోరుతున్నారు.

# రూ.49వేల కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన

విజయవాడ, మే 2 అమరావతి దశ దిశ తిరిగిపోయే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.49,040 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. వీటితో పాటు మరో రూ.8 వేల కోట్ల విలువైన ఇతర పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాజధాని అమరావతిలో రూ.49,040 కోట్ల వ్యయంతో 74 ప్రాజెక్టుల పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు భవనాలతో పాటు ఇతర ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. ఐకానిక్ భవనాలుగా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లను మూడేళ్లలో ఇతర ప్రాజెక్టులను రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది.అమరావతి రాజధాని నేలపాడులో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును రూ. 856 కోట్ల రూపాయల వ్యయంతో తొలి రెసిడెన్షియల్ హౌసింగ్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో జీ+18 అంతస్తులతో కూడిన 12 టవర్లను నిర్మించబోతున్నారు. మొత్తం 1200 అపార్ట్‌మెంట్లు ఉంటాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారుల నివాసాల కోసం భారీ బహుళ అంతస్తుల భవన సముదాయాల నిర్మాణాల బ్యాలెన్స్ పనులను 452 కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తుల కోసం గవర్నమెంట్ కాంప్లెక్స్ ఏరియాలో రూ. 419 కోట్ల వ్యయంతో జీ ప్లస్ 1 విధానంలో మొత్తం 71 బంగ్లాల బ్యాలెన్స్ పనులు పూర్తి చేస్తారు. అమరావతిలో అసెంబ్లీ రూ. 617 కోట్లతో ఐకానిక్ అసెంబ్లీ భవన నిర్మాణం చేపడుతున్నారు. బేస్‌మెంట్+గ్రౌండ్+3 ఫ్లోర్లతో ఈ భవనం నిర్మిస్తున్నారు. రాజధానిలో తాత్కాలిక హైకోర్టు స్థానంలో శాశ్వత ప్రాతిపదికన ప్రపంచస్థాయి ఐకానిక్ హైకోర్టు భవనాన్ని 786 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు నివాస, కమర్షియల్ రిటర్నబుల్ ప్లాట్లను ప్రభుత్వం అందిస్తోంది. వివిధ జోన్లలో దాదాపు 15 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఎల్‌పీఎస్ ఇన్ఫ్రా పనులు చేపడుతోంది.వీటికి మోదీ శంకుస్థాపన చేశారు. సచివాలయం కోసం జీ ప్లస్ 40 విధానంలో 4 వేల 668 కోట్ల రూపాయల వ్యయంతో ఐకానిక్ సచివాలయ టవర్ల నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. మొత్తం 5 టవర్లను డయాగ్రిడ్ విధానంలో చేపడుతున్నారు. రాజధానిలో వరద సమస్యను శాశ్వతంగా నివారించటానికి వీలుగా 5 వేల 944 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 13 ప్యాకేజీలలో పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు రాజధానిలో రోడ్లు, కేబుల్స్ రహిత డక్ట్స్, సైకిల్ ట్రాక్లకు సంబంధించిన పునరుద్ధరణ పనులను 9 వేల150 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్నారు.వీటన్నింటికీ మోదీ శంకుస్థాపన చేశారు.

# భారతీయ జనతా పార్టీ దండేపల్లి మండల అధ్యక్షులుగా బందెల రవి గౌడ్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 02 : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం నర్స గ్రామానికి చెందిన బందెల రవి గౌడ్ ని భారతీయ జనతా పార్టీ జైపూర్ మండల అధ్యక్షులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ నియమించారు. గతంలో పార్టీ నిర్మాణానికి, ఎంతగానో కృషి చేసిన రవి గౌడ్ ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీకి విధేయుడు గా పని చేయటం వలన బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా నియమించటం పట్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బందెల రవి గౌడ్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో నాకు రెండవసారి పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించటం పట్ల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కి విధేయుడు గా ఉంటూ నా శక్తికి మించి పార్టీ ని మండలంలో ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తానని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు తెలియజేస్తానని తెలిపారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

## -చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 2:చెన్నూరు నియోజకవర్గంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలపై చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. గడ్డం వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందించారు.

వరి, మామిడి, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం అందడంతో జిల్లా అధికారులను తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు.

నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఉండేందుకు భరోసా కల్పిస్తూ మాట ఇచ్చారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రభుత్వ సహాయం అందేలా ప్రయత్నిస్తానన్నారు.

ఇది రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వ తత్వానికి నిదర్శనమని స్పష్టం చేశారు.

ప్రతి ఒక్క రైతు బాధను ప్రభుత్వం గౌరవంగా తీసుకుంటుందని చెప్పారు.

ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా దుగుట రాజ్ కుమార్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 02 : మంచిర్యాల లోని జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన దుగుట రాజ్ కుమార్ ని భారతీయ జనతా పార్టీ జైపూర్ మండల అధ్యక్షులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ నియమించారు.గతంలో పార్టీ నిర్మాణానికి,ఎంతగానో కృషి చేసిన రాజ్ కుమార్ ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీకి విధేయుడుగా పని చేయటం వలన రాజ్ కుమార్ ని రెండవ సారి పార్టీ మండల అధ్యక్షులుగా నియమించటం పట్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు రెండవసారి పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించటం పట్ల పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కి విధేయుడుగా ఉంటూ నా శక్తికి మించి పార్టీ ని మండలంలో ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తానని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు తెలియజేస్తానని తెలిపారు.

# క్వాంటమ్ సిటీగా అమరావతి

విజయవాడ, మే 2 అమరావతి విషయంలో కేంద్రం మరో ముందడుగు వేసింది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , లార్సన్ & టూబ్రో సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం ఈ మూడు దిగ్గజ సంస్థల కేంద్రంగా జరగనుంది. 2026, జనవరి 1న దీన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అనేది క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధన- అభివృద్ధికి కేంద్రంగా ఏర్పడే హబ్. ఇన్నోవేషన్ టెక్నాలజీ ఎకో సిలికాన్ వ్యాలీ వివిధంగా కేంద్రమా? క్వాంటెక్నాలజీకి ఇది కూడా ముఖ్యకేంద్రంగా ఉంటుంది. క్వాంటమ్ కంప్యూటర్లు క్విబిట్స్ అనే ప్రత్యేకమైన డేటా యూనిట్లను ఉపయోగించి సాధారణ కంప్యూటర్ల కంటే వేగంగా సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించగలుగుతాయి.. ఇది డ్రగ్ డిస్కవరీ, క్లైమేట్ మోడలింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురావచ్చు.ఈ ప్రాజెక్ట్ భారతదేశపు నేషనల్ క్వాంటమ్ మిషన్‌తో అనుసంధానంగా ఉండనుంది. ఈ మిషన్ లో 50 నుండి 1,000 ఫిజికల్ క్విబిట్స్ కలిగిన మధ్యస్థాయి క్వాంటమ్ కంప్యూటర్ల అభివృద్ధి, దేశీయంగా అంతర్జాతీయంగా 2,000 కిలోమీటర్ల దూరంలో శాటిలైట్ ఆధారిత భద్రతా కమ్యూనికేషన్ వ్యవస్థల స్థాపన వంటి లక్ష్యాలున్నాయి. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (అబా), లార్సన్ & టూబ్రో (ఒఒ) సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు సమక్షంలో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నది.

# తిరుమల హిల్స్ వాసుల ఇక్కట్లు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 మే 2025**గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ నాయకులు 2 మే రోజున పుప్పాలగూడలోని సెక్రటేరియట్ కాలనీ, తిరుమల హిల్స్ పరిసర ప్రాంత ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యల సేకరణలో భాగంగా: సెక్రటేరియట్ కాలనీ రోడ్డు నంబర్ 10 ప్రక్క నుండి పారే పందెంవాగు నాలపై కొంత మేర మాత్రమే డోమ్ రూపంలో సిమెంట్ కట్టడం జరిగినదనీ విస్తు పోతున్నారు. ఇట్టి డోమ్ కట్టడం పందెంవాగు నాలపై పూర్తిగా వేసినట్లయియితే ప్రజలకు ఎంతో కొంత మేలుచేసిన వారౌతారని తద్వారా స్థానికులు దుర్వాసన పాలు కాకుండా ఆరోగ్యాలతో విరాజిల్లు తారని తెలియ చేసినారు. ఇదే రోడ్డులో ఉన్న ఖాళీ స్థలం మొత్తంగా కుప్పి తొట్టి మాదిరిగా చెత్తా చెదరంతో ఉండడం వలన దోమల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని వాపోయారు. ప్రజా ప్రోయోగార్థం మంచినీటి సరఫరా సమయ పాలన లేకుండా లైన్ మెన్ ల ఇష్టారాజ్యంగా వేళా పాలా లేకుండా అరగంట సేపు సరఫరా చేస్తున్నట్లు, బోరింగులలో నీటిమట్టం లేనందువలన ప్రజలు ఇక్కట్ల పాలౌతున్నామని తమ అభిప్రాయాన్ని వ్యక్త పరచారు. ఇట్టి పరిస్థితిలో ప్రైవేట్ ట్యాంకర్ల యజమానులు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని అల్లాడి పోతున్నారు. తిరుమల హిల్స్ మొత్తంగా విద్యుత్ సరఫరా సరిగా లేదని పై పెచ్చు రోడ్డు నంబర్ 14 చివరలో వీధి దీపాలు అసలు వెలగడం లేవని చిమ్మ చీకటిలో బయటకు రావడానికి స్థానికులు జంకుతున్నారని తెలిపినారు. తిరుమల హిల్స్ రోడ్డులు మొత్తం కుప్పితోట్లోల మాదిరి ఎక్కడ బడితే అక్కడ చెత్తా చెదారంతో విరాజిల్లుతున్నదని తెలిపినారు. ఇట్టి రోడ్డు చివరలో కాలువనుండి దుర్గంధంతో పాటు విష నాగులు వస్తున్నావని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవితం గడుపుతున్నామని బయ బ్రాంతులతో తెలిపినారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంఘం శ్రీకాంత్, బుద్ధోలు బాబు, బండమీది మల్లేష్, దిలీప్, బిట్లుగ రాజు, శ్రీనివాస్ చారి, రాజేంద్ర ప్రసాద్, సుమనళిని, యాలాల కిరణ్ డిమాండ్ చేస్తున్నారు.



## రోడ్డుపై లేస్తున్న డస్టుతో ఇబ్బంది పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 2 (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలో గల పోచారం నుండి జాతీయ రహదారి 161 సంగుపేట్ ఎక్స్ రోడ్ వరకు రోడ్డు పనులను ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్కు అప్పగించారు సదురు కాంట్రాక్టర్ రోడ్డుపైన కంకర వేసి వదిలేశాడుఇప్పటికి నాలుగు ఐదు నెలలుగడుస్తున్నా రోడ్డుపైన డాంబర్ వేయకుండా,వదిలివేయడంతో ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే జంకుతున్నారు ఎందుకంటే ప్రతినిత్యము ఈ రోడ్డుపై నుండి యస్, ఇటిక్యాల, శివారులో గల ఎమ్మెస్ స్పిరిట్ కంపెనీ యొక్క భారీ లిక్కర్ వాహనాలు అలాగే ముదిమాణిక్యం గ్రామానికి చెందిన భారీ లోడుతో ఉన్న శుద్ధ లారీలు వెళ్లడంతో వాటి వెనకాల రోడ్డుపైన ఉన్నటువంటి కంకర డస్ట్ లేవడంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు అది కళ్ళల్లో పడి వాహన చోదకులు గాయాలపాలై ఆసుపత్రులకు డబ్బులు వెచ్చించుకుంటున్నారు సదురు కాంట్రాక్టర్ను ప్రజాబలం పత్రిక రిపోర్టర్ చరవాణిలో మాట్లాడితే ఇప్పుడువస్తాం అప్పుడు వస్తామంటూ మాట దాటి వేస్తున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు పైన డాంబర్ వేయించ గలరని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు......

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పైన ఎమ్మెల్యే కవ్వంపల్లికి వినతిపత్రం అందజేత.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండలం లో ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యల పైన మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించి చెప్పడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రకారంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, నాలుగు నెలల నుండి ఆగిపోయిన వేతనాలను ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి కమిషనర్ ఆఫీస్ కు ఫోన్ చేయడం జరిగింది. కమిషనర్ కార్యాలయ సిబ్బంది స్పందించి వేతనాలు రాని విషయం వాస్తవమే అని త్వరలోనే వారి సమస్య పరిష్కారం చేస్తామని కమిషనర్ ఆఫీస్ నుండి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు, మమత, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మొయినాబాద్ లో వీర రాఘవరెడ్డి పై దాడి

రంగారెడ్డి చిలుకూరు ఆలయం పూజరిపై దాడి జరిగిన కేసులు నిందితుడు వీర రాఘవరెడ్డిపై శుక్రవారం మోయినాబాద్ లో దాడి జరిగింది. కండిషనల్ బెయిల్ పై మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి వస్తుండగా వీర రాఘవ రెడ్డి పై 20 మంది దాడి చేసారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో సంతకం చేసి తిరిగి వస్తుండగా ఓ టీ స్టాల్ వద్ద ఆగిన వీర రాఘవరెడ్డిపై దాదాపు 20 మంది టీ స్టాల్ వద్దకు వచ్చి దాడి జరిపారు. బాధితుడు దాడిలో గాయపడ్డాడు. మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ ఎస్సై మారుతి జన్మదిన వేడుకలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మిల్కురి మారుతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమానికి ముందు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మారుతి ఎస్సై దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి, పేదలకు అన్నదానం తో పాటు కేక్ పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మిల్కురి మారుతి ఎస్ఐ మాట్లాడుతూ నేను కూడా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ లో భాగస్వామ్య డినని, 2020 కరోనా కష్టకాలం నుండి నేటి వరకు నాలుగు సంవత్సరాలకు పైగా 1470 రోజులుగా నిర్విఘ్నంగా( ప్రతిరోజు) రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో అన్నదాన, సేవా కార్యక్రమాలు క్రమం తప్పక నిర్వహిస్తున్న సభ్యులకు, ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాలకు వెన్నంటి ఉండి సహకారం అందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, పాత సంతోష్, పొలాస రాజేందర్,పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, కవితా పాల్గొన్నారు

## రాజన్న ఆలయ ఉద్యోగికి పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ఓపెన్ స్లాబ్ హాలులో రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో పంప్ ఆపరేటర్ గా పని చేసిన కూరగాయల శంకర్ పదవి విరమణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్న శంకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. పదవి విరమణ అనంతరం శంకర్ దంపతులు సంతోషకరమైన మరియు సంతృప్తికరమైన శేషజీవితం గడపాలని సహచర ఉద్యోగ బృందం కోరుకున్నారు. ఇంజనీరింగ్ విభాగం యొక్క ఔట్సోర్సింగ్ సిబ్బంది కూరగాయల శంకర్ ను గజమాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగ యూనియన్ సభ్యులు ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు కాంటాక్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం.

### మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.
### వారంలో మూడు రోజులు ఎమ్మెల్యే ఆన్ వీల్స్.
### హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ప్రతి వారంలో మూడు రోజులు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువగా ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మానకొండూరు నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్రస్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా, వాటిని తక్షణమే ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పరిష్కరించారు.

అనంతరం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రీచ్ ది ఆన్ రీచ్డ్ అనే థిమ్ తో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభించమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానానికి వినియోగించుకునేలా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్ ను తయారు చేయించి ప్లే స్టోర్లో అందుబాటులో ఉంచామని, ఈ యాప్ ను నియోజకవర్గంలోని 2.28 లక్షల మంది ఓటర్ల ఐడీకి అనుసంధానం చేయించమని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఈ యాప్ లో అప్ లోడ్ ( నమోదు) చేసుకుంటే వాటిని అధికార బృందం పరిశీలించి పరిష్కరిస్తుంది అని వివరించారు. పరిష్కారాలను, ఇతరాత్ర సమాచారాన్ని నోటిఫికేషన్ ద్వారా ఆయా ఫిర్యాదుదారులకు పంపిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటి నుంచే తమ సమస్యను విన్నవించేందుకు అవకాశం దాని స్టేటస్ తెలుసుకునే అవకాశం కల్పించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్ ను డిజైన్ చేసి యాప్ స్టోర్ లో అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు, అవసరమైతే సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ తదితర శాఖల పరిధిలో ప్రజలకు సమస్యలు ఉంటే తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అనంతరం గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంజూరు చేశారు.

కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు.

ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పెన్షన్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ, తదితరు అంశాలపై ప్రజలు లేవనెత్తున సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ సుదర్శన్ రెడ్డి, తాసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీవో శశికళ సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీ ఓ శ్రీనివాస్, తదితర రెవిన్యూ, పంచాయతీరాజ్, సెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ...ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్పల్లి (ప్రజా బలం) మే 02: కూకట్పల్లి ,బాలానగర్ మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో బాలనగర్ మండలానికి సంబంధించి 145 మంది లబ్ధిదారులకు కూకట్పల్లి మండలానికి సంబంధించి 80 మంది లబ్ధిదారులకు మొత్తం 225 మందికి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడబిడ్డ పెళ్లయితే వారి ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో మొదట యాభై ఒక్కవేలను ఇచ్చేవారని తర్వాత 71 వేలుగా చేసి మళ్లీ ఆయన అంతటాయిని ఒక లక్షా నూట పదహారు రూపాయలు దేశంలో ఎక్కడా లేనివిధంగా అందించడం జరిగిందని మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తులం బంగారం ఇస్తామన్నారని ఇప్పటికీ అది నోచుకోలేదని లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని అన్నారు.. ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహా యాదవ్ ,పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మండది శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ఎమ్మార్వో, శ్రీనివాస్,స్వామి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు...

# ఉగ్ర దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ ముస్లింల ర్యాలీ...




కూకట్పల్లి (ప్రజా బలం) మే 02 : కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు.

శుక్రవారం నమాజ్ ( ప్రార్థన) అనంతరం, ఎల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏ పి జె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని. పాకిస్తాన్ ముర్దాబద్, డౌన్ డౌన్. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు.మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు.పాకిస్తాన్ చేయించినట్టే హ్యేమైన చర్యకు పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు.దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమం లో ముస్లిం యువకులు,మత పెద్దలు భారీ గా పాల్గొన్నారు.

# ముత్తంగి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



రాజేందర్ నగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 మే 2025 భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు తొలి మలి దశలలో పాల్గొన్న ఉద్యమకారుడు ముత్తంగి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు పుప్పాలగూడ సెక్రటేరియట్ కాలనీలో గల నల్లపోచమ్మ దేవాలయంలో జరిగిన సందర్భముగా పాల్గొన్న స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మానకొండూరు ఎమ్మెల్యే.

## 67 మంది లబ్ధిదారులకు 17.20 లక్షలు మంజూరు.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట,( ప్రజాబలం ), శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన17.20 లక్షల రూపాయల విలువ గల చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మండలానికి 13వ విడతలో 23 మందుకి ఆరు లక్షల 20 వేల రూపాయలు, 14వ విడతలో 44 మందికి11 లక్షల రూపాయలు వెరసి మొత్తం 17 లక్షల20 వేల రూపాయలు మంజూరు కాగా వీటిని మానకొండూరు ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశిధర్, తాసిల్దార్ ఎమ్. ఏ. ఫరూక్, ఎంపీ ఓ శ్రీనివాస్, మానకొండూరు మండల అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఒట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, కేశవరెడ్డి, రజనీకాంత్, సురేందర్ రెడ్డి, రాజేశం, సత్య రెడ్డి, యాస తిరుపతి, లింగం, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



కంటోన్మెంట్ నియోజకవర్గం (ప్రజాబలం ప్రతినిధి):సికింద్రాబాద్ పరిధి లోని 42 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు.

ఆడపిల్లల పెళ్లిళ్లు చేసే తల్లిదండ్రులకు ఖర్చులు భారం కాకుండా ప్రభుత్వం తరఫున అందించే సాయమే ఈ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని, గత ప్రభుత్వ కాలంలో ఈ చెక్కులు చాలా ఆలస్యంగా వచ్చేవని కాని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వేగంగా చెక్కులను పంపిణీ చేస్తుందని అన్నారు.

ప్రభుత్వం ఏ మంచి పనిచేసినా విమర్శలు చేయడం, నిందలు వేయడం ప్రతిపక్షాలు అలవాటు చేసుకున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల పేరుతో కమీషన్లు దండుకొని రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని దిగజార్చాయని అందుకే హామీల అమలు కాస్త అలస్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమం పట్ల మాత్రం వెనకడుగు వేయడం లేదని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం కేవలం ఆ పార్టీ నాయకుల రీసైక్లింగ్ దందా కే ఉపయోగపడిందని ప్రజలు ఆ బియ్యం తినలేక ఇబ్బంది పడ్డారని అన్నారు.

ఇక బిజెపి సన్నబియ్యం తామే ఇస్తున్నామని క్రెడిట్ కోసం పాకులాడుతుందని బిజెపి సన్నబియ్యం ఇస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఈ పథకం ఎందుకు అమలు చేయట్లేదు అని ఎద్దేవా చేశారు.

ప్రతిపక్షాల డైవర్షన్ పాలిటిక్స్ లో పడకుండా ప్రజలు తమకు మంచి చేస్తుంది ఎవరో తెలుసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

### ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు

### ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి

### నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 2:ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

5 నుంచి 20వ తేదీవరకు.

గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను




ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు.

ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు


విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటితోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %ఐ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్,లా%ఐ% ఆర్డర్ డిజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, సైబరాబాదు డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టరు రాధికాగుప్తా, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తై బజార్ కథ ముగిసిన ముచ్చట.



THE CITIZEN'S COUNCIL
For a Better Society
Registered under Telangana Societies Act 2001 (No:524 of 2024)

Subject: Immediate Cancellation of Thai Bazaar Auction Due to Alleged Irregularities

Date:- 04/04/2025

To
The Municipal Commissioner,
Manikonda Municipality,
Rangareddy District, Telangana.

Respected Sir,

We, the members of the Citizens Council, are writing to express our grave concerns regarding the ongoing auction process for the Thai Bazaar conducted by the Manikonda Municipality. While we fully support and stand for the livelihood of street vendors, we believe that their rights must be protected under the laws established, particularly the Street Vendors (Protection of Livelihood and Regulation of Street Vending) Act, 2014, and the Telangana Government's G.O.Ms.No.89 dated 10.06.2020. These laws aim to regulate and safeguard street vending in urban areas, ensuring that vendors are not deprived of their livelihood without following due process.

Furthermore, we are concerned about the substantial cash transactions, including ₹23 lakhs in previous auctions, which raise serious questions about financial transparency and accountability. These transactions may also violate the Prevention of Money Laundering Act, 2002, and the Income Tax Act, 1961, both of which mandate the proper reporting of such significant cash dealings.

In light of these concerns, we respectfully request the immediate cancellation of the ongoing Thai Bazaar auction to prevent further complications. Continuing with this process could lead to violations of established laws and regulations, and may undermine the rights of street vendors.

We trust that the Manikonda Municipality will take swift and appropriate action to address these issues.

Thank you for your prompt attention to this urgent matter.

Yours faithfully,
Shaik Aarif Mohammed
General Secretary,
The Citizens Council

Cc:
The District Collector, Rangareddy District
The Commissioner, Directorate of Municipal Administration, Government of Telangana
The Enforcement Directorate, Government of India
The Income Tax Department, Government of India

# 6-76/1/5/601 Flat no.601, Plot No.5, Dollar Hills, Puppalaguda, Manikonda, Gandipet Mandal, Ranga Reddy Dist, Telangana - 50008

+91 9177958989

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 మే 2025.** వీధి వ్యాపారుల చట్టంతో తై బజార్ పేరిట అక్రమార్జనకు చెక్. 2014 లో కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారులకు చట్టబద్ధత మరియు బ్రతుకు దెరువు భద్రత కల్పించాలన్న సదుద్దేశంతో పార్లమెంట్లో చట్టం చేసి అన్ని రాష్ట్రాలకు చట్టాన్ని అమలు చేయాలని సూచించిన నేపథ్యంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2016 లో వీధి వ్యాపారులకు చట్టబద్ధత స్కీమ్ ను విడుదల చేసి దాన్ని అమలు చేయాలని తగు సూచనలు చేస్తూ 2020 జూన్ నెల 10 వ తేదీన జీవో నంబర్ 89 కూడా జారీ చేయడం జరిగింది. చట్టాన్ని అమలు పరచాల్సిన అధికారులు, అనధికారులతో కుమ్మక్కై చట్టానికి తూట్లు పొడిచి చట్టబద్ధత లేని తాయి బజార్ పేరిట ఇష్టం వచ్చిన రీతిలో జవాబు దారీ తనం లేకుండా గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఇట్టి కార్యక్రమంను అదుపులో పెట్టమని, చట్టబద్ధత గల వీధి వ్యాపారులకు అన్యాయం జరుగకుండా బ్రతుకు దెరువు భద్రత కల్పించాలనీ ది సిటిజన్స్ కౌన్సిల్ మణికొండ వారు గత కొద్దిరోజులుగా లేవనెత్తుతున్న వీధి వ్యాపారుల చట్టం విషయమై పలుమార్లు మణికొండ మున్సిపల్ కమిషనర్ ను, సి.డి.ఎం.ఏ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగినను అట్టి వినతి పత్రాలన్ని తుంగలో త్రొక్కి పట్టించు కోకుండా ముందుకు సాగడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతికగా భావించాలి.

**వీధి వ్యాపారుల చట్టంతో ఊరట – బలవంతపు వసూళ్ళు బంద్.**

ఏప్రిల్ 3 రోజున మణికొండ మున్సిపల్ కమిషనర్ తై బజార్ కి టెండర్ జారీ చేయడాన్ని పేపర్ ప్రకటన గావించిన వెను వెంటనే 4 ఏప్రియల్ రోజున తై బజార్ కి ముగింపు పలికి వీధి వ్యాపారుల చట్టం అమలు చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ మణికొండ తరపున మున్సిపల్ కమిషనర్, సి.డి.ఎం.ఏ మరియు జిల్లా కలెక్టర్ లకు అర్జీ పెట్టుకోవడం, అది కాస్తా వృధా ప్రయాసగ పరిణితి చెందడం ప్రత్యాయముగ అడ్వకేట్ ద్వారా నోటీసులు జారీ చేయడం అట్టి లీగల్ నోటీస్ లకి కూడా స్పందించని కారణంగా ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున గౌరవ హైకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 11108/2025 దాఖలు చేయడం జరిగింది. గౌరవ హైకోర్టులో దాకలు చేసిన రిట్ పిటిషన్ కి రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ శాఖ అధికారుల తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా తాయిబజార్ వేలం పాట కొనసాగించి 61,30,000/- గాను నిర్ణయించి అందులో సగభాగం వసూలు చేయడం జరిగినదనీ సమాచారం కానీ గౌరవ హైకోర్టులో కేసు పెండింగ్ ఉన్న దరిమిలా వేలం పాట హక్కుదారునికి ముందుకు సాగడానికి అవసరమైన ఆదేశాలు ఇవ్వకుండా మణికొండ మునిసిపల్ అధికారులు నిమ్మకుండా ఉండడం అంత డబ్బు పెట్టుబడి పెట్టిన వారీ పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్న చందాన వారి ప్రతి చర్య ఎలాగ కొనసాగుతుందో వేచి చూడాల్సిందేనని మరియు మునిసిపల్ అధికారులు అటు గౌరవ హైకోర్టుకు కావాలని సమయ పాలన గావిస్తూ మూడు వారాలుగా నాన్చుతూ, జవాబు చెప్పవలసిన తీవ్ర వత్తిడి దృష్ట్యా అవసరాన్ని అనుసరించి గత్యంతరం లేని పరిస్థితిలో వీధి వ్యాపార చట్టాన్ని అమలు చేయాలని, అది కూడా కేవలం మణికొండ కే కాకుండా సంపూర్ణ తెలంగాణాలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ తో పాటు అన్ని అర్బన్ మున్సిపల్ కౌన్సిల్ తది తరులందరికీ వర్తించేలాగా మునిసిపల్ అధికారులు మార్గదర్శకాలను సూచిస్తూ ఏప్రియల్ 26 రోజున ఒక సర్క్యులర్ నంబర్ 798291/MEPMA - SUSV/Gen/2/2025 జారీ చేయడం జరిగింది.

**తై బజార్ కథ మణికొండలో ముగిసిన ముచ్చట.**

ఇక మీదట వీధి వ్యాపారుల పేరిట రోడ్లపై డబ్బాలు పెట్టి అద్దెకు ఇవ్వడం నేరం మరియు అక్రమంగా డబ్బాలకు అనుమతి ఇచ్చి వారి దగ్గర డబ్బులు వసూలు చేయడం అంతకన్నా పెద్ద నేరం అని ఇప్పటికైనా అధికారులు స్పందించి పైన



తెలిపిన ఉత్తర్వులను అనుసరించి వెను వెంటనే మణికొండలో వీధి వ్యాపారుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ కోరుతున్నది. అంతేకాదు కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని అమలు చేయకుండా తై బజార్ పేరిట అక్రమార్జనను ప్రోత్సహించి నందుకు సి.బి.ఐ ని కూడా రానున్న రోజులలో విచారించమని కోరడ మవుతుందనీ ది సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉపేందర్నాథ్ రెడ్డి, దిలీప్ కక్కడ్, రామసుబ్బా రెడ్డి, సాగర్, బొడ్డు శ్రీధర్ లు తెలియ జేసినారు.

## జన గణన తో పాటు, కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నాం.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు. బత్తుల మహేందర్ యాదవ్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రెండు రోజుల క్రితం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జన గణనతో పాటు, కుల గణన చేస్తామని చెప్పిన నిర్ణయానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రధాని మోడీకి ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, వెనుకకు నెట్టి వేయబడిన కులాలకు న్యాయం జరగాలంటే, సమగ్ర కుల గణన జరిగినప్పుడే వారి యొక్క ఆర్థిక స్థితిగతులు, సామాజిక స్థితిగతులు, తెలిసి ఎక్కడ అన్యాయం జరిగిందో, తెలుసుకొని ఆ వర్గాలకు బిజెపి ప్రభుత్వం తరపున న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది అని రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ అన్నారు.

## జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భావన రుషి జయంతి



**జహీరాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 2(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా/ జహీరాబాద్ పట్టణంలో ఈరోజు భావన ఋషిజయంతి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ మందిరం నందు శ్రీ వేణుభట్ పంతులుగారి ఆధ్వర్యంలో దండి విట్టల్ దంపతులచే రుద్రాభిషేకము నిర్వహించినారు. వైశాఖ శుద్ధ పంచమి నాడు భక్త మార్కండేయులు ధూమ్రావతి దంపతులు యజ్ఞము చేయుచుండగా ఆ యజ్ఞమునందు భావనాముని ఐదు మంత్రములచే హెూమ కుడంబునజన్మించెను .కనుక పంచ వటియను నామమున ముల్లోకముల పేరు నొందేను.ఇదియును గాక వేద పారాయణం చేయుచు జన్మించినందున దేవతలు ఋషులందరును మార్కండేయులు వేద శీర్ష%శీ%డను నామంబు చేసిరి సమస్త వేద విజ్ఞానము తన భావమందు ఉండినందున భావనారాయణయుడనియు పేరిడిరి,మరియు శ్రీమన్నారాయణ నిఅంశమున జన్మించిన వాడుగా ఉండి సమస్త విద్యలు తెలిసి సర్వులకు చెప్పువాడుగా ఉండి సప్త ఋషుల ద్వారా తన తండ్రి అయిన మార్కండేయుని ద్వారా విద్యలు విలువిద్యలు, మాయోపాయమైన విద్యలు బ్రహ్మవిద్యయు కూడా నభ్యసించిన వాడై యుండిభావనారాయణుడనేనామంతో దినదినమున ప్రవర్తన శుక్లపక్ష చంద్రుని దిక్కరించినట్లు భావనారాయణడు 16 సంవత్సరముల వాడై 14 లోకములకు ప్రకాశముగా వెలుగొందిచుండెను ఈశ్వరుని ఆజ్ఞతో సూర్యపుత్రిక యొక్క భద్రావతి తో భావనాముని వివాహము జరిగినది దేవతల ఆజ్ఞతో అడవులకు భార్య సమేతముగా పులుల మందతో వెళ్ళుచుండగా కాలువాసురుడను రాక్షసుడు చూసి అడ్డగించారు అప్పుడు భావనముని ఆ రాక్షసునితోయుద్ధము చేసి సంవరించేను.రాక్షసుల సంవాహ రము తెలిసి దేవతలు జయ జయ ద్వనులతో బేరి నాదములు చేసి పుష్ప వర్షములు కురిపించిరి .ఈ ప్రకారముగా ప్రపంచమునకు ప్రాణముల భయము పోగొట్టి మాన రక్షణ చేసి దేవతలందరితో బిరుదు పొంది ఆనందకరముగా కనకాద్రి పట్టణమున భార్యాభర్తలు అన్యోన్యంగా సంసారం చేయుచుండిరీ . సంసారము చేయుచుండగాకొన్ని దినములకు ఏ కొత్తర శత పుత్రులు కలిగి కనకాద్రి పట్టణమున ఆనందదాయకముగా మానరక్షణకు వస్త్రములు తయారు చేయుచు సమస్త దేవతలకు ఇచ్చుచుండగా దేవతలందరూ సంతోషించి నారాయణుని హృదయ పద్మము నుండి తంతువులు తీసి శాలువాలు తయారు చేయువారు గాన వీరికి పద్మశాలీయులని నామకరణము చేసిరి. ఈనాటి అభిషేకకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్. సగ్గంవిట్టల్ ,గద్దె వెంకటేశం ,కొడపాక నాగరాజు ,గాజుల రామలింగం కుల బాంధవులు పండాల్ ప్రభు ,గడ్డం గోపాల్ ,ఎల్గొండ వెంకటేశం , నీలి రాజేష్ తదితరులుపాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు

## రోటరీ క్లబ్ మంజీరా సంగారెడ్డి 24 వ వార్షికోత్సవము



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/** సంగారెడ్డి:శుక్రవారం నాడు సెయింట్ ఆన్స్ స్కూల్ కంది యందు రోటరీ క్లబ్ మంజీరా సంగారెడ్డి 24 వ వార్షికోత్సవము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో 5 మంది వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ ఇవ్వడం జరిగింది,రోటరీ క్లబ్ గత 24 సంవత్సరాలుగా ఉచిత విద్యా, వైద్యం, మరియు బాల,బాలికలకు ఫ్రీ సైకిల్స్, ప్రభుత్వ పాఠశాలలకు బెంచెస్ మరియు మహిళలకు కుట్టుమిషన్స్, పోలియో నిర్మూలన, వైద్య శిబిరం లు నిర్వహించడం జరిగింది రెస్ట్ బెంచెస్ ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏ. కిషన్, కార్యదర్శి,అంజయ్య ప్రాంతీయ చైర్మన్, పూసల లింగాగౌడ్, సహస్ర, సాయిరాం హాస్పిటల్ డైరెక్టర్ డా. రాజుగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్. జి. అంజయ్య, రాష్ట్ర వికలాంగుల అధ్యక్షులు శ్రీమతి. జుబేదా బేగం, ఐసిఎం అధ్యక్షులు దేనియల్ రాజు మరియు క్లబ్ సభ్యులు కే. దినేష్, కె. దశరథ్, యం. పాండురంగం,కే. భూమయ్య,నాగిరెడ్డి మాజీ ఏంఈవో . అంజయ్య, బి. కమలాకర్,జనక్ సింగ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ కుటుంబాలకు వైకాపా నుంచి ముప్పు

కాకినాడ జిల్లా దోమాడ గ్రామంలో ఆర్అండ్బి రోడ్డు పక్కన ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాలవారికి వైసీపీ నేతలతో ముప్పు ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.. కాకినాడ జిల్లా బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ . గతంలో వైసీపీ హయాంలో అనపర్తి నియోజకవర్గంలో ఎన్నో అక్రమాలు,దౌర్జన్యాలు జరిగాయని సూర్యనారాయణ రెడ్డి చేసిన అవినీతి నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన బహిరంగ చర్చకు రాగలరా అంటూ సవాల్ విసిరారు

## మానవత్వాన్ని చాటుకున్న బీమ్ యువత.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమల గ్రామానికి చెందిన నీరంక లత ( కొర్రి సప్న ) గత కొన్ని రోజులుగా క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో, ఆమె ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న భీమ్ యువత సభ్యులు శుక్రవారం రోజున ఆమె ఇంటికి వెళ్లి 12,000/- నగదు రూపాయలను మరియు 50 కిలోల రైస్ బ్యాగును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ధూమాల గ్రామస్తులు భీమ్ యువత సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దీని యువత సభ్యులు గడ్డం జితేందర్, లింగాల సందీప్, ఈసరి కిరణ్, మంగురపు నిఖిల్, గడ్డం వెంకటేష్, కొత్త అరుణ్, బురక రాజు, రేసు మనోజ్, ఈసారి ప్రవీణ్ లు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com